# తీన్మార్

teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 219 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 8 డిసెంబర్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.


## సినీ నిర్మాత దిల్ రాజుకు ప్రభుత్వం కీలక బాధ్యతలు

**టీఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియామకం.... ఈ మేరకు సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ**



హైదరాబాద్, డిసెంబర్ 07 (తీన్మార్ న్యూస్): సినీ నిర్మాత దిల్ రాజుకు తెలంగాణ ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. ఆయనను తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎఫ్‌డీసీ) ఛైర్మన్‌గా నియమిస్తూ సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. దిల్ రాజు ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగుతారు. దిల్ రాజు అసలు పేరు వీ వెంకటరమణారెడ్డి. ఆయన స్వస్థలం నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం నర్సింగ్ పల్లి గ్రామం. మాపల్లె చారిటబుల్ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు

మిగతా 2 లో

# తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు సర్వం సిద్ధం



**తేదీ, సమయం ఖరారు చేస్తూ స్టేట్ చీఫ్ సెక్రటరీ ఆర్డర్స్**

**తెలంగాణ సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు సర్వం సిద్ధమవుతోంది. ఈ నెల 9 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహాన్ని అవిష్కరించనున్న విషయం తెలిసిందే.**

హైదరాబాద్, డిసెంబర్ 07 (తీన్మార్ న్యూస్): ఈ మేరకు శనివారం తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ తేదీ, సమయం ఖరారు చేస్తూ స్టేట్ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి ఆర్డర్స్ ఇచ్చారు. డిసెంబర్ 9, సాయంత్రం 6:05 నిమిషాలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేయనున్నట్లు ఉత్తర్వు జారీ చేశారు. అన్ని విభాగాలకు సంబంధించిన చీఫ్ సెక్రటరీలు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, ఉన్నత అధికారులు, అధికారులు, వర్కింగ్ స్టాఫ్,కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆవిష్కరణ వేడుకలకు హాజరు కావాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.







# బతుకమ్మ లేకుండా తెలంగాణ తల్లి విగ్రహం

**కాంగ్రెస్ ప్రభుత్వంపై గళం విప్పుతున్న మేధావులు**

**విగ్రహ ప్రతిష్టను ఆపాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు**

హైదరాబాద్, డిసెంబర్ 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణ తల్లి విగ్రహ వివాదం ముదురుతూనే ఉంది. బతుకమ్మ లేకుండా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించిన కాంగ్రెస్ ప్రభుత్వంపై మేధావులు గళం విప్పుతున్నారు. రేవంత్ రెడ్డి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నారు. నూతన తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ప్రముఖ రచయిత జూలూరి గౌరీ శంకర్ హైకోర్టును

మిగతా 2 లో

# తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు కేసీఆర్‌కు ఆహ్వానం

**అధికారికంగా ఆహ్వానించిన మంత్రి పొన్నం ప్రభాకర్**



హైదరాబాద్, డిసెంబర్ 07 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన జరిగే తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ని రాష్ట్ర బీసీ సంక్షేమం మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానించారు. ఇదే

మిగతా 2 లో




## కేటీఆర్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా 15 ఏళ్లు మా ప్రభుత్వమే

**టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపణలు**

హైదరాబాద్, డిసెంబర్ 07 (తీన్మార్ న్యూస్): కేసీఆర్, కేటీఆర్ ఎన్ని జిమ్మిక్కులు, పల్టీలు కొట్టినా వారిని తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. రాబోయే 15 ఏళ్లు ఈ రాష్ట్రంలో ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం

మిగతా 2 లో





# టెట్ ఎగ్జామ్ తేదీలు మార్చాలని కోరుతున్న అభ్యర్థులు

**ఒకే షెడ్యూల్లో నెట్, టెట్ పరీక్షలు**

**అభ్యర్థుల్లో నెలకొన్న అయోమయం**

**తెలంగాణలో ఏటా రెండు సార్లు టెట్ పరీక్ష నిర్వహిస్తామని చెప్పిన కాంగ్రెస్ సర్కారు అందుకు అనుగుణంగా రెండో టెట్ కు ఈ ఏడాది నోటిఫికేషన్ ఇచ్చింది. దీంతో కొత్తగా టీచర్ కావాలనుకున్న అభ్యర్థుల ఆనందానికి అవధులు లేవు. కానీ టెట్ పరీక్ష తేదీలు విన్న అభ్యర్థులకు మాత్రం చిన్న చిక్కు వచ్చి పడింది.**

తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 07 (తీన్మార్ న్యూస్): దీంతో రాష్ట్ర ప్రభుత్వం టెట్ ఎగ్జామ్ తేదీలు మార్చాలని అభ్యర్థులు కోరుతున్నారు. నేషనల్ ఎలిజిబులిటీ టెస్ట్ (నెట్), టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ (టెట్) ఒకే షెడ్యూల్లో పరీక్షలు జరగనున్నాయి. జూనియర్

మిగతా 2 లో

# తెలంగాణ సిగలో మరో మణిహారం

**విద్యుత్తు సరఫరాలో దేశంలోనే నంబర్‌వన్‌గా నిలువనున్న రాష్ట్రం**

**అతిపెద్ద విద్యుత్ కేంద్రంగా అవతరించిన యాదాద్రి థర్మల్ ప్లాంట్**

**యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ జాతికి అంకితం: సీఎం రేవంత్**






**తెలంగాణ సిగలో మరో మణిహారం చేరింది. విద్యుత్తు సరఫరాలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నంబర్‌వన్ స్థానంలో నిలువనుంది. సూపర్ క్రిటికల్ టెక్నాలజీ తో దేశంలో ప్రభుత్వ రంగంలో అతిపెద్ద థర్మల్ విద్యుత్ కేంద్రంగా యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ అవతరించింది. దేశ విద్యుత్ రంగానికి దేశానికి కలికితురాయిగా నిలిచిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ను సీఎం రేవంత్ రెడ్డి జాతికి అంకితం చేశారు. కేసీఆర్ కలల ప్రాజెక్టు.. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ రాష్ట్రానికి ఆశాదీపమైంది.**

తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 07 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేకుండా నిరంతరాయంగా వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేసి మిగులు విద్యుత్తు కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో గత రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యాదాద్రి థర్మల్ ప్లాంట్ (YTPS) నిర్మాణాన్ని చేపట్టింది. నల్లగొండ జిల్లా దామరచర్ల

మిగతా 2 లో



## వరంగల్ చపాట మిర్చికి జీఐ టాగ్ గుర్తింపు

**రెండేండ్ల క్రితం దరఖాస్తు చేయగా తాజాగా ఆమోదం**

వరంగల్ జిల్లా, డిసెంబర్ 07 (తీన్మార్ న్యూస్): ఉమ్మడి వరంగల్ జిల్లాలో మాత్రమే సాగయ్యే చపాట మిర్చికి అరుదైన గుర్తింపు లభించింది. ఎర్రటి రంగుతోపాటు తక్కువ మోతాదులో కారం ఉండే ఈ రకం మిరప తాజాగా జీఐ (జియోగ్రాఫిక్ ఇండికేషన్) ట్యాగ్‌ను సాధించింది. చపాట మిరపకు జీఐ ట్యాగ్ కోసం తిమ్మంపేట మిర్చి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ

మిగతా 2 లో

# అధికారం మాత్రమే కోల్పోయామ్ పోరాడేతత్వం కాదు

**పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు**

**రసమయి రూపొందించిన షార్ట్ ఫిల్మ్ విడుదల చేసిన కేటీఆర్**



తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 07 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ పార్టీ అధికారం మాత్రమే కోల్పోయిందని, పోరాడే తత్వాన్ని కాదని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రూపొందించిన షార్ట్ ఫిల్మ్‌ను శనివారం తెలంగాణ భవన్ లో విడుదల చేసిన కేటీఆర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని విధంగా ఓడిపోయామని, పార్లమెంట్ ఎన్నికల్లో

మిగతా 2 లో





# ఇక అత్యంత చౌకగా ఇంటర్నెట్ సేవలు

**టి ఫైబర్ ద్వారా ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్**

**ఈ మేరకు ప్రభుత్వం సన్నాహాలు**

**మొదటి దశలో అందుబాటులోకి 2096కి పైగా జిపీలు**

తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 07 (తీన్మార్ న్యూస్): అత్యంత చౌకగా ఇంటర్నెట్ సేవలు లభించనున్నాయి. టి ఫైబర్ ద్వారా ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్ ఇచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. ఈ పథకంలో భాగంగా ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్‌ను ప్రభుత్వం 300 రూపాయలకే ఇవ్వనుంది. ఈ కనెక్షన్ ద్వారా ప్రతి ఇంట్లో ఉన్న టీవీని కంప్యూటర్ మాదిరిగా వినియోగించుకోవచ్చు. దీని ద్వారా టీవీలోనే ప్రత్యేక వెసులబాటును కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. 20 ఎంబిబిఎస్

మిగతా 2 లో

## సైన్యంలో చేరాలనుకునే యువతకు అవకాశం

**జనవరి 6 నుండి మార్చి 9 వరకు ఆర్మీ ర్యాలీ**



హైదరాబాద్, డిసెంబర్ 07 (తీన్మార్ న్యూస్): సైన్యంలో చేరి దేశానికి సేవలందించాలనుకునే నిరుద్యోగ యువతకు శుభవార్త అందుతోంది. 2025 జనవరి 6 నుండి మార్చి 9 మధ్య సికింద్రాబాద్‌లోని జోగిందర్ సింగ్ స్టేడియం, ఏఓసీ సెంటర్‌లో అగ్నివీర్ (ఆర్మీ) రిక్రూట్‌మెంట్

మిగతా 2 లో

## మున్సిపాలిటీల్లో 51 గ్రామ పంచాయతీల విలీనం

**ఈ మేరకు గెజిట్ విడుదల చేసిన ప్రభుత్వం**

**హైకోర్టు తీర్పు ప్రకారం విలీనానికి ఆమోదం**

హైదరాబాద్, డిసెంబర్ 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి, సంగారెడ్డి జిల్లాల్లోని 51 గ్రామ పంచాయతీలను సమీప మున్సిపాలిటీల్లో విలీనం చేస్తూ గెజిట్ విడుదల చేసింది. హైకోర్టు తీర్పు ప్రకారం ఈ విలీనానికి ఆమోదం తెలిపిన ప్రభుత్వం, గ్రామాల పరిపాలనలో మార్పు తీసుకువచ్చే దిశగా ముందడుగు

మిగతా 2 లో

తీన్మార్
తెలుగు దినపత్రిక

## ఏడు లక్షల మంది ఆత్మహత్యలా....

విద్య ఎప్పుడో వ్యాపారంగా మారింది. తమ పిల్లలను ఉన్నతంగా చదివించాలని, మంచి ర్యాంకు సాధించాలన్న తల్లిదండ్రుల ఆరాటమే కార్పొరేట్ కాలేజీలకు పెట్టుబడిగా మారింది. విద్యా వ్యాపారాన్ని పెంచి పోషిస్తోంది. ఈ ఇరువురి ఆటలో విద్యార్థులు సమిధలవుతున్నారు. చదువుకునే రోజులు పోయాయి.. చదువుకొనే రోజులు ఎప్పుడో వచ్చాయి. సౌకర్యాలు.. ర్యాంకులు, అనుభవం కలిగిన అధ్యాపకులను సాకుగా చూపి.. ఇష్టానుసారంగా కాలేజీలు ఓపెన్ చేస్తున్నాయి కార్పొరేట్ సంస్థలు. ఇందులో అడ్మిషన్ల పేరుతో లక్షల రూపాయలు ఫీజులు తీసుకుంటున్నాయి. తల్లిదండ్రులు కూడా కార్పొరేట్ కాలుజీలో చేర్పిస్తే తమ పిల్లల భవిష్యత్ బాగుంటుందని భావిస్తున్నారు. ఇదే ఆరాటాన్ని కార్పొరేట్ విద్యా సంస్థలు తమకు పెట్టుబడిగా మార్చుకుంటూ విద్యా వాప్యారాన్ని విస్తరిస్తున్నాయి. అందినకాడికి దోచుకుంటున్నాయి. మరోవైపు ఫీజులు తీసుకున్నాం కాబట్టి విద్యార్థుల సామర్థ్యానికి మించి చదువులపై ఒత్తిడి చేస్తున్నారు. తిట్టడం, కొట్టడం, అవమానించడం లాంటి ఘటనలు నిత్య కృత్యమయ్యాయి. ఇటు తల్లిదండ్రులకు ఏమీ చెప్పుకోలేక.. అటు చదవలేక విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిలో ఎక్కువ మంది నీట్‌కు సిద్ధమవుతున్న విద్యార్థులు ఉంటున్నట్లు ఒక పరిశీలనలో తేలింది. గణాంకాల ప్రకారం, చదువుకుంటోన్న విద్యార్థుల వయసు 15 నుంచి 17 ఏళ్ల మధ్య ఉంటుంది. ఈ నగరంలో తమ తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఒంటరిగా జీవించడం అంత తేలికైన విషయం కాదురోజూ కనీసం 13 నుంచి 14 గంటల పాటు చదువుకోవాల్సి ఉంటుంది. టాపర్లతో తీవ్రమైన పోటీ ఉంటుంది. ఇది విద్యార్థులను మరింత ఒత్తిడికి గురి చేస్తుంది. ప్రభుత్వ డేటా ప్రకారం, 2021 ఏడాదిలో భారత్‌లో 13 వేల మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. 2020 గణాంకాలతో పోలిస్తే, ఈ గణాంకాలు 4.5 శాతం ఎక్కువ. ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతున్న వివరాల ప్రకారం, ప్రతి సంవత్సరం సుమారు 7 లక్షల మంది ఆత్మహత్య చేసుకుంటున్నారు. 15 నుంచి 29 ఏళ్ల మధ్య వయసు ఉండి చనిపోతున్న వారిలో ఆత్మహత్య నాలుగో ప్రధాన కారణంగా ఉంటోంది. పది రోజుల వ్యవధిలో ముగ్గురు విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఇక కట్టడి చేయాల్సిన పాలకులు, అధికారులు చోద్యం చూస్తున్నారు. బీబీనగర్ మండలం పెద్దపలుగు తండాకు చెందిన భానోత్ తనూష్‌నాయక్ తల్లిదండ్రులు నగరానికి వలస వచ్చారు. కుషాయిగూడలో నివాసం ఉంటున్నారు. అన్నోజిగూడలోని నారాయణ జూనియర్ కలేజీలో తనుష్‌ను ఇంటర్ (ఎంపీసీ) ఫస్ట్ ఇయర్ లో చేర్పించారు. హాస్టల్ బాత్‌రూంలోకి వెళ్లి ఎంతసేపటికీ బయటకు రాలేదు. దీంతో విద్యార్థులు తలుపులు పగుల గొట్టి లోనికి వెళ్లి చూడగా ఉరికి వేలాడుతూ కనిపించాడు. సిబ్బంది వెంటనే తనుష్‌ను ఆస్పత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. తనుష్ ఫిట్స్‌తో చనిపోయాడని యాజమాన్యం బుకాయిస్తోంది. ఒత్తిడి కారణంగానే ఆత్మహత్య చేసుకున్నాడని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం చిన్న తండాకు చెందిన ప్రజ్ఞారెడ్డి ప్రగతినగర్‌లోని ఎన్ఎస్ఆర్ ఇంపల్స్ ఐఐటీ గల్స్ క్యాంపస్‌లో ఎంపీసీ సెకండియర్ చదువుతోంది. కళాశాల హాస్టల్‌లో ఉంటోంది. సోమవారం ఉదయం 9:30 గంటలకు తాను ఉంటున్న హాస్టల్‌లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుంది. యాజమాన్యం విషయం దాచి మతదేహాన్ని హుటాహుటిన గాంధీ ఆస్పత్రికి తరలించింది. ప్రజ్ఞారెడ్డి మతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వేధింపుల కారణంగా ఆత్మహత్య చేసుకుందా లేక ఇతర కారణాలేమైనా ఉన్నాయా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. జిల్లా కోదాడలోని స్నేహ నర్సింగ్ కళాశాలలో అసోం రాష్ట్రానికి చెందిన నర్గీస్ పర్వీన్ బీఎస్సీ సెకండియర్ చదువుతోంది. కాలేజీ ఫీజు చెల్లింపు ఆలస్యమైంది. దీంతో యాజమాన్యం విద్యార్థినిపై ఫీజు కోసం ఒత్తిడి చేసింది. దీంతోకాలేజీ హాస్టల్‌లోని తన గదిలో శానిటైజర్ తాగింది. గమనించిన సహచర విద్యార్థులు సూర్యపేట ఆస్పత్రికి తరలించగా కోలుకుంటోంది. స్మార్ట్‌ఫోన్లు ప్రస్తుతం ప్రతి ఒక్కరి చేతుల్లో ఉంటున్నాయి. కొంతమంది పిల్లలు వాటిని దుర్వినియోగం చేస్తున్నారు. ఇంటర్నెట్‌కు బానిసలుగా మారుతున్నారు. దీని వల్ల, కొందరు క్లాస్‌లకు బంక్ కొడుతున్నారు. దీంతో ఇతర పిల్లలతో పోలిస్తే వెనుకబడి పోతున్నారు. పిల్లలు వెనుకబడిపోయినప్పుడు డిప్రెషన్‌లో కూరుకుపోతున్నారు. ఆ తర్వాత ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇక్కడ కోచింగ్ చాలా వేగంగా ఇస్తారు. ఒకవేళ ఒకటి లేదా రెండు మూడు రోజులు క్లాస్‌లకు వెళ్లకపోయినా, కోచింగ్ ఇన్‌స్టిట్యూట్లు చెబుతున్న పాఠాలను వారు అందుకోలేకపోతారు." సైకియాట్రిస్ట్ డాక్టర్ ఎంఎల్ అగర్వాల్ చెప్పారు. 200 నుంచి 300 వరకు విద్యార్థులున్న క్లాస్‌లు ఒకసారి వెనుకబడితే, ఆ సిలంబస్‌ను అందుకోవడం అంత తేలికైన విషయం కాదు. దీంతో మానసిక ఒత్తిడి తీవ్రంగా పెరిగిపోతుంది. ఈ ప్రభావం టెస్ట్‌లపై కనిపిస్తోంది. ఇది విద్యార్థులలో మరింత ఒత్తిడిని పెంచుతోంది. నిపుణలు చెబుతున్న ప్రకారం, కోటాలో చదువుకుంటోన్న చాలా మంది విద్యార్థుల వయసు 15 నుంచి 17 ఏళ్ల మధ్యలో ఉంటుంది. వారి జీవితాల్లో ఇది చాలా కీలకమైన సమయం. కానీ, వాస్తవంగా వారింకా పిల్లలే. పిల్లలు ఇక్కడికి వచ్చే సమయం, శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెందే దశ. హార్మోనల్ మార్పులు కూడా అప్పుడే వస్తాయి" అని డాక్టర్ ఎంఎల్ అగర్వాల్ చెప్పారు. పిల్లల మనస్సులో ఏముందో తల్లిదండ్రులు తెలుసుకుంటూ ఉండాలి. వారితో ఎక్కువ సేపు గడపాలి, మాట్లాడాలి. దీంతో పిల్లలు వారి మనస్సులోని భావనలను బయటికి చెబుతారు" అని నిపుణులు సూచించారు.

# వ్యాధి నిరోధక టీకాల నిర్వహణపై ఒకరోజు శిక్షణ



ములుగు జిల్లా, డిసెంబర్ 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ కమిషనర్, శిశు ఆరోగ్యము మరియు వ్యాధి నిరోధక టీకాల జాయింట్ డైరెక్టర్, ఆదేశానుసారము శనివారం ములుగు మెడికల్ కాలేజ్ లెక్చరర్ హాల్లో వ్యాధి నిరోధక టీకాల నిర్వహణపై ఒకరోజు శిక్షణ కార్యక్రమము జరిగింది. శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యతను వివరించి, సరియైన కాలంలో పిల్లలకు టీకాలు ఇచ్చి ఆరోగ్యవంతులుగా తయారు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్లను మరియు సూపర్వైజర్లను కోరారు .ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని, ఉప కేంద్రాలు నిర్దిష్టమైన మైక్రో యాక్షన్ ప్లాన్ తయారుచేసి దానికి అనుగుణంగా టీకా ఇచ్చు ప్రదేశాలను ఎంపిక, చేసుకుని అక్కడికి లబ్ధిదారులైన పిల్లలను వారి తల్లిదండ్రులు తీసుకువచ్చే విధంగా పిల్లల తల్లిదండ్రులను అవగాహన కల్పించాలని తెలిపారు. క్షయ కాలేయ పోలియో డిఫ్తీరియా కోరింత దగ్గు ధనుర్వాతం మీజిల్స్ రూబీల్ల వాంతులు విరోచనాలు నిమోనియా శ్వాస పూస సంబంధమైన వ్యాధులకు ఇచ్చే టీకాల నిల్వలను నిర్వహణను మరియు రిపోర్టుల తయారీల గురించి రాష్ట్రం నుంచి వచ్చిన డాక్టర్ మురారి రాజేంద్రప్రసాద్ డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ డేవిడ్ డాక్టర్ అతుల్ వైద్యాధికారులకు మరియు సూపర్వైజర్లకు సమగ్ర శిక్షణ ఇచ్చారు. అంతేగాక ఐరిస్క్ ప్రాంతాలలో (0బి5) సంవత్సరాల వయసుగల పిల్లలను గుర్తించి, ఒక్కరిని వదలకుండా టీకాలు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు ఆరోగ్యం మరియు వ్యాధి నిరోధక టీకాల ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రణధీర్ , జిల్లా తల్లి ఆరోగ్యము మరియు పోషకాహార ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ జిల్లా అసంక్రమిక వ్యాధుల నియంత్రణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్ కుమార్, ఇంచార్జ్ డెమో సంపత్ ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, జిల్లాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు మరియు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కోసం వివరాలను నమోదు కీలకం

**- ఎలాంటి పొరపాట్లు తావివ్వద్దు**
**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు జిల్లా, డిసెంబర్ 07 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అర్హులను గుర్తించడానికి ఇండ్ల స్థలాల వివరాల నమోదు కీలకమని, నమోదు సందర్భంగా ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వద్దని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ఇంచార్జ్ సంపత్ రావుతో కలిసి జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, గ్రామ కార్యదర్శులకు పవర్ ప్రజెంటేషన్ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ఇండ్ల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇండ్ల వద్దకు వెళ్లి ఇంటి స్థలాన్ని పరిశీలించి ధ్రువీకరణ పత్రాలను, లబ్ధిదారుల ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ వివరాలను సేకరించాలని సూచించారు. లబ్ధిదారులు ఇండ్ల వద్ద లేని పక్షంలో వలస వెళ్లిన వారికి సెల్ ఫోన్ ద్వారా వివరాలను సేకరించాలని, వివరాల సేకరణను ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని తెలిపారు. నిర్దేశించిన గడువు లోగా వివరాలను సేకరించాలని, ఎలాంటి తప్పులు లేకుండా పూర్తిచేయాలని అన్నారు. సేకరించిన వివరాలను వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని, ఆన్లైన్లో నమోదు చేసే సమయంలో ఎలాంటి సమస్య తలెత్తిన సంబంధిత ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. గ్రామాలలో చేపట్టిన వివరాల సేకరణ పూర్తి సమాచారాన్ని ఎప్పటికి అప్పుడు జిల్లా అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, గ్రామ కార్యదర్శులు ఆయా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్లో కేసుల పరిష్కారం చేయాలి

**- రాజి మార్గమే రాజా మార్గం అనే నినాదాన్ని ప్రజల్లో నింపాలి**
**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు**
**- పోలీసు అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి**






జయశంకర్ భూపాలపల్లి జిల్లా, డిసెంబర్ 07 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో డిసెంబర్ పద్నాలుగవ తారీఖున నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసులను పరిష్కారం చేయడానికి కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు పోలీసు అధికారులకు సూచనలు చేశారు. పోలీసు అధికారులతో శనివారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ప్రజల్లో ద్వేష భావాలను తగ్గించి కేసుల్లో రాజీ మార్గాన్ని అలవాటు చేయాలని అన్నారు. రాజి మార్గమే రాజా మార్గం అని ప్రజల్లో నింపాలని, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పోలిసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జి గారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రా రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి అఖిల, అడిషనల్ ఎస్పీ బోనాల కిషన్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి రూపాన్ని మానవ రూపంగ మార్చిన రేవంత్ రెడ్డి

**- అధికారంతో రేవంత్ రెడ్డికి కండ్లు మూసుకుపోయినయ్**
**- కాముని ఉమేష్ చంద్ర సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు**



చిన్నకోడూర్, డిసెంబర్ 07 (తీన్మార్ న్యూస్): అధికారం రాగానే రేవంత్ రెడ్డికి కండ్లు మూసుకుపోయాయని అన్నుమిన్ను తెల్వకుండా పాలన చేస్తున్నాడని సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు కాముని ఉమేష్ చంద్ర అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా చిన్న కోడూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ లతో కలసి కాముని ఉమేష్ చంద్ర ప్రెస్ నోట్ విడుదల చేసి మాట్లాడుతు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారం ఉంది కదా అని కనులు మూసుకొని అన్ను మిన్ను తెలవకుండా పాలన సాగిస్తూ దేవత రూపాన్ని పోలి ఉన్న తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మార్చి మానవ రూపంతో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం తెలంగాణకు అవమానకరమని వారు అన్నారు నాడు కెసిఆర్ తెలంగాణ గౌరవాన్ని సూచించే విధంగా తెలంగాణ తల్లి విగ్రహానికి కిరీటం ఒక చేతిలో బతుకమ్మ మరో చేతిలో వడ్ల కంకి జొన్న కంకులతో కూడిన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే యావత్ తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా ప్రతి గ్రామంలో ఆ విగ్రహాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి అధికారం అడ్డుపెట్టుకొని తెలంగాణ గౌరవప్రదమైన బతుకమ్మ తీసి వేయడమే కాకుండా తెలంగాణ రాచరికన్ని సూచించే కిరీటాన్ని తొలగించడం కాంగ్రెస్ పార్టీ గుర్తును సూచించే విధంగా కేవలం హస్తం మాత్రమే ఉంచడం ఇది హేయమైన చర్యని వారు అన్నారు. అంతే కాకుండా వేములవాడ క్షేత్రంలో ఉన్న కోడెలను అధికార అడ్డుపెట్టుకొని దేవదాయ శాఖ మంత్రి సహాయంతో వరంగల్ కు చెందిన వ్యక్తి కొండ సురేఖ అనుచరుడు గోశాల పేరుతో 60 కోడెలను తీసుకుపోయి నిర్దాక్షిణ్యంగా కోతకు అమ్ముకుంటే తూతూ మంత్రంగా కేసు చేసి వదులుకున్నారు తప్పితే సంబంధిత ఆలయ ఈఓ పైన గాని సంబంధిత దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ పైన కాని చర్యలు ఎందుకు తీసుకోరు అని వారు ప్రశ్నించారు దేవాలయ కోడెలు కోతకు అమ్ముకున్న విషయం రాష్ట్రవ్యాప్తంగా దవలాలముల వ్యాపిస్తే బిజెపి నిమ్మకు నీరెత్తనట్లుగా ఉండడం కాంగ్రెస్ బిజెపిలు చీకటి ఒప్పందంలో ఉన్నాయని తేటతెల్లం ఐనదని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కాముని ఉమేష్ చంద్ర, కాముని శ్రీనివాస్, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, మన్నే ఆనంద్, గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి, తీగుల్ల రాజిరెడ్డి తదితరులు ఉన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం మార్నింగ్ వాక్



**పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**

పరకాల, డిసెంబర్ 07 (తీన్మార్ న్యూస్): ప్రజా సమస్యల పరిష్కారం కోసం మార్నింగ్ వాక్ అని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి హుజురాబాద్ రోడ్డు, దామెర చెరువు కట్ట, వేల్లంపల్లి రోడ్డు, కొత్త మున్సిపాలిటీ నుండి క్యాంపు కార్యాలయం వరకు మార్నింగ్ వాక్ లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వాకింగ్ చేస్తూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటును పరిశీలించారు. ప్రజలకు చేరువగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం చేసేందుకు మార్నింగ్ వాక్ ఉపయోగపడుతుందన్నారు.

# 50 లక్షల రూ.తో విప్ర బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ ప్రారంభం



వరంగల్, డిసెంబర్ 07 (తీన్మార్ న్యూస్): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలోని 15వ డివిజన్ గొర్రెకుంటలో 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన విప్ర బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎం ఎల్ సి బస్వరాజు సారయ్యరాజేందర్ రెడ్డి, కే ఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ ,డి ఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి భవనాలకు స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, డిసెంబర్ 07 (తీన్మార్ న్యూస్): మహిళా శక్తి భవన సముదాయాల నిర్మాణం కోసం లక్ష్మీదేవిపల్లిలోని ఇల్లందు క్రాస్ రోడ్ లో కేటాయించిన స్థలాన్ని శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీరాజ్ ఇంజ నీర్ శ్రీనివాస్ రావును అక్కడ చేపట్టబోయే నూతన భవన నిర్మాణ అంచనాలను అడిగి తెలుసుకున్నారు. మహిళా శక్తి భవనాలకు రూ 5. కోట్ల వ్యయ అంచనాలను రూపొందించినట్లు తెలిపారు. అత్యంత విశాలమైన భవనాన్ని ఏర్పాటు చేయాలని అధికారుల ఆదేశించారు. మహిళా శక్తి భవనాలు అందుబాటులోకి వస్తే స్వయం సహాయక సంఘాలకు ఎంతగానో దోహదపడతాయనిఅన్నారు. కలెక్టర్ వెంట పంచాయతీరాజ్ ఏఈ శివలాల్,సిబ్బంది శ్రీనివాస్‌తదితరులు ఉన్నారు.

# వరంగల్ మిర్చికి అరుదైన ఘనత



హైదరాబాద్: ఉమ్మడి వరంగల్ జిల్లాలో సాగు చేసే చపాట మిర్చికి అరుదైన ఘనత లభించింది. దీనికి జీయో ట్యాగ్ గుర్తింపునకు ఇండియన్ పేటెంట్ ఆఫీస్ ఆమోదం తెలిపింది. ఈ రకం మిరపకాయలు టమాటా వలె ఉంటాయి. ఇందులో కారం తక్కువ మోతాదులో ఉంటుంది. రెండేళ్ల క్రితం ఈ మిర్చికి వరంగల్ మార్కెట్‌లో రూ.లక్ష ధర పలకడం గమనార్హం.

# రైస్ మిల్ పై చర్యలు తీసుకోవాలి

**– లక్ష్మీ నరసింహ రైస్ మిల్ పై జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు**



శాయంపేట, డిసెంబర్ 07 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని గట్ల కనపర్తి గ్రామంలో ఉన్న లక్ష్మీ నరసింహ రైస్ మిల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి.తిరుపతి జాయింట్ కలెక్టర్ ఏ.వెంకట్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గతంలో రబీ సీజన్ లో సీఎంఆర్, ఎగగొట్టడం, 75 ఏసీకే లకు అగ్రిమెంటు చేసుకొని 40 లక్షల డిపాజిట్ చేసి మిగతా 35 లక్షలను చెల్లించని రైస్ మిల్ కు ఎక్కువ ధాన్యాన్ని అందించడం వలన 40 ఏసీకే పూర్తయినక ఓ పి ఎం ఎస్ ఎస్ ఎంటర్ కాకపోవడంతో రైతులకు డబ్బులు అందడం లేదని, ప్రభుత్వం ధాన్యం అందించిన రైతులకు 48 గంటల్లోపు డబ్బులు జమ చేయాలని, ఆదేశించిన అమలు కావడం లేదని, ధాన్యం దిగుమతి కోసం రైతులు రోజుల తరబడి ఎదురు చూస్తున్నారని, తరుగు పేరుతో ధాన్యాన్ని తీసుకుంటున్నారని, సిఎంఆర్ ఎగొట్టిన మిల్లులకు ధాన్యం ఇవ్వద్దని ఆదేశాలున్న ప్రభుత్వ అధికారులు మాత్రం అవేమీ పట్టించుకోకుండా ధాన్యం సేకరణకు అవకాశం ఇచ్చారని, దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు.

# సామాన్య ప్రజలకు అండగా నిలవాలి

**– విద్యా వైద్యం, స్థానిక సమస్యల' పై దృష్టి పెట్టండి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**

ములుగు, డిసెంబర్ 07 (తీన్మార్ న్యూస్): శనివారం హైదరాబాద్ క్యూ న్యూస్ కార్యాలయంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను మర్యాదపూర్వకంగా కలిసిన మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యులు అచ్చునూరి కిషన్. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ సభ్యులతో మాట్లాడుతూ స్థానిక సమస్యల'పై అరా తీశారు. నిత్యం సామాన్య ప్రజలకు అండగా ఉంటూ పేద ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు వచ్చిన వారి పక్షాన నిలబడి సమస్యల సాధనకై కృషి చేయాలని, అలాగే విద్య వైద్యం పై ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థులకు, సామాన్య ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని టీమ్ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



తీన్మార్ మల్లన్న టీమ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కౌటం రవి పటేల్, జనగాం జిల్లా కో ఆర్డినేటర్ తుప్పతి శ్రీనివాస్, హైమద్ పాషా, టీమ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రిలో మైత్రీ ట్రాన్స్ క్లినిక్ ప్రారంభం

**అంగన్ వాడీ కేంద్రాలలో యూనిఫార్మ్స్ పంపిణీ మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్**





మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 07 (తీన్మార్ న్యూస్): మహబూబాద్ జిల్లా ఏరియా ఆసుపత్రి నందు ట్రాన్స్ జెండర్ల కోసము మైత్రి ట్రాన్స్ క్లినిక్ ను ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ముఖ్య అతిథి గా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గురువారము ట్రాంజెండర్స్ మైత్రి ట్రాన్స్ క్లినిక్ ను ఉపయోగించు కోవాలని మరియు వారికి సంక్షేమ పథకాలలో లబ్ధి చేకూరాలని అన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని అంగన్వాడి సెంటర్, జామాండ్ల పల్లి నడివాడ అంగన్ వాడీ సెంటర్ ను ప్రారంభించి విద్యార్థులకు యూనిఫార్మ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ధనమ్మ సిడిపిఓ శిరీష మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట్ లకావత్ డాక్టర్ జగదీష్ భానోత్ మరియు ట్రాన్స్ జెండర్ జిల్లా అధ్యక్షులు వర్షా ఉపాధ్యక్షులు హరిణి మరియు పావని వాహిని స్వప్న పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీల్లో సీఎం కప్ ప్రారంభం



**జిల్లా యువజన మరియు క్రీడా అధికారి సిహెచ్ రఘు**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, డిసెంబర్ 07 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీలో పండుగ వాతావరణంలో సీఎం కప్ 2024 క్రీడా పోటీలను ఘనంగా ప్రారంభించడం జరిగిందని జిల్లా యువజన మరియు క్రీడా అధికారి సిహెచ్



రఘు తెలిపారు. జిల్లాలోని చెల్పూర్ పెద్దాపూర్ ఘనపూర్ గ్రామాలలో గ్రామస్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు హెడ్మాస్టర్లు అనేకమంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. గ్రామస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు మండల స్థాయిలో పాల్గొంటారు.

# మ్యాచర్ వచ్చిన వెంటనే టోకెన్

**– కొయ్యూర్ కొనుగోలు కేంద్రాన్నీ సందర్శించిన పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య**

మల్హర్ రావు.: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వరిదాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యం మ్యాచర్ వచ్చిన వెంటనే వ్యవసాయ అధికారులు టికెన్ ఇస్తారని, కాంట నిర్వహించిన వెంటనే నిర్వాహకులు ధాన్యం విక్రయించిన రైతుకు రశీదు ఇవ్వడం జరుగుతుందని తాడిచెర్ల పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొ%శీ%డయ్య అన్నారు. మండలంలోని కొయ్యుర్ కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు.కేంద్రంలో మ్యాచర్ వచ్చిన ధాన్యం లేదని,మ్యాచర్ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లుగా తెలిపారు.రైతులు అపోహలు నమ్మొద్దని తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలల్లో విక్రయించి మద్దతు ధర రైతులు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం



గ్రేడ్ ఏ రకం క్వింటాల్ వరి ధాన్యానికి రూ. 2,320 ఇస్తుందని, అదేవిధంగా, సాధారణ రకానికి రూ. 2,300 ఇస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, క్వింటా సన్న ధాన్యానికి అదనంగా మరో రూ. 500 బోనస్ కూడా ఇస్తున్నట్లుగా తెలిపారు

# యూనివర్సిటీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**– సమస్యలను పట్టించుకోని యూనివర్సిటీ వీసీ**
**– ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కామన్ మెస్ సందర్శన**
**– మంద శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి**

హనుమకొండ కేయు, డిసెంబర్ 07 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. శనివారం రోజున ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కమిటీ అధ్యక్షుడు పురుషోత్తం సాయి కిరణ్ ఆధ్వర్యంలో బాయ్స్ కామన్ మేస్ ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం యూనివర్సిటీ అధికారులు అందించడం లేదన్నారు. అన్నం మొత్తం పలుకు పలుకు ముద్ద అవుతుంది అన్నారు సగం సగనికి మంది విద్యార్థులు మెస్ లో తినకుండా వారు డబ్బులు పెట్టి బయట తింటున్నారన్నారు యూనివర్సిటీ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. అలాగే ఉదయం మార్నింగ్ పూట టిఫిన్ 9 గంటలకే అయిపోతుందన్నారు అలాగే కూరలు కూడా మధ్యాహ్నం పూట 1:30 నిమిషాలకు అలాగే రాత్రిపూట 8:20 నిమిషాలకు అయిపోతున్నాయి అన్నారు మేస్ బిల్లులు విపరీతంగా పెంచి యూనివర్సిటీ అధికారులు విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదన్నారు అలాగే గర్ల్స్ కు సంబంధించిన కామన్ మేస్ లో కూడా అన్నం బాగుండడం లేదన్నారు వారికి అన్నం తినేటప్పుడు భోజనంలో చిన్న చిన్న పురుగులు వస్తున్నాయన్నారు ఇంత జరుగుతున్న యూనివర్సిటీ వీసీ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా యూనివర్సిటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారికి న్యాయమైన





భోజనం అందించాలన్నారు అలాగే మెను ప్రకారం టిఫిన్ లంచ్ టైంలో ఒక గంట సమయం ఎక్కువ విద్యార్థులకు పెంచాలన్నారు. లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పరిపాలన భవనాన్ని ముట్టడిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ జిల్లా కమిటీ సభ్యులు మడికొండ ప్రశాంత్ వినయ్ రాజ్ కుమార్ సందీప్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు మంత్రి దుద్దిళ్ల శంకుస్థాపన

వరంగల్ జిల్లా, డిసెంబర్ 07 (తీన్మార్ న్యూస్): శనివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు వరంగల్ జిల్లా గీసుగొండ మండలం శాయంపేటలో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ పైలాన్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన శాఖ ఆధ్వర్యంలో 2 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని, 863 ఆర్ఎన్ఆర్ లేఔట్ ప్లాట్ల లేఅవుట్ ను, 58 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే వెటర్నరీ హాస్పిటల్ నిర్మాణ పనులకు, 10 కోట్ల రూపాయల వ్యయంతో ఎమ్మెస్మీ పార్క్ (మైక్రో మినీ స్మాల్ ఇండస్ట్రీస్) లో రోడ్లు, డ్రైన్లు, మంచినీటి సరఫరా తదితర అభివృద్ధి పనులకు,పంచాయతి రాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో సంగెమ్ మండలం లోహిత నుండి గోపనపల్లి గ్రామం వరకు 4 కోట్ల 80 లక్షల వ్యయంతో నిర్మించే బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ భూ నిర్వాసిత లబ్ధిదారులకు పట్టాలు అందించి, పారదర్శకంగా డ్రా పద్దతిలో లే అవుట్ ప్లాట్ల కేటాయింపు నిర్వహణను ప్రారంభించి, అనంతరం ప్రసంగించారు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ



సభలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రావుల రాజేశ్వరరావు, నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలి

**– ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలి**
**– జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్**

జనగామ జిల్లా, డిసెంబర్ 07 (తీన్మార్ న్యూస్): గ్రామీణ క్రీడా రంగాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తోందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ అన్నారు. శనివారం, జిల్లాలోని దేవరుప్పుల మండలంలోని చిన్న మడూర్ గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా సీఎం కప్ క్రీడా పోటీలను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రారంభించారు. ఈ సందర్భంగా కబడ్డీ పోటీలో భాగంగా క్రీడాకారులను అభినందిస్తూ జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే క్రీడాకారులతో మమేకమై కబడ్డీ ఆడగా, వారిలో మరింత స్ఫూర్తిని, ఉత్తేజాన్ని కలిగించారు. నేటి నుంచి జనవరి 2 వరకు గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు అన్ని రకాల క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. అదే విధంగా ఈ క్రీడా పోటీలను విజయవంతం



చేయాలని కోరారు. అనంతరం అదే మండలంలోని పెద్ద మడూర్ గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను ప్రత్యేక మొబైల్ యాప్ లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పక్కాగా లబ్ధిదారుల వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ లో సజావుగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్ మహిపాల్, ఎంపిడిఓ లక్ష్మీ నారాయణ, ఎంపీఓ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ద్వారా టెంట్ హౌస్ సాకారం

**– సీఎంకు, చిన్నారెడ్డికి, నోడల్ అధికారికి ధన్యవాదాలు తెలిపిన లబ్దిదారుడు**
**– ప్రజావాణికి 360 దరఖాస్తులు**

హైదరాబాద్: ముఖ్యమంత్రి ప్రజావాణి కార్యక్రమం ద్వారా జనగాం జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ మండలం తాటికొండ గ్రామానికి చెందిన బాణాల రమేష్‌కు టెంట్ హౌస్ దుకాణం ఏర్పాటు చేసుకోవాలనుకున్న కల సాకారమైంది. మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌కు లబ్దిదారుడు రమేశ్ వచ్చాడు. తనకు బ్యాంకు రుణం ఇప్పించినందుకు, సబ్సిడీ మీద టెంట్ హౌజ్ దుకాణం ఏర్పాటు చేయించినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి, ప్రజావాణి ఇన్‌చార్జి చిన్నారెడ్డికి, నోడల్ అధికారి దివ్యకు లబ్దిదారులు రమేశ్ ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ మంజూరు అయినప్పటికీ బ్యాంక్ అధికారులు సివిల్ స్కోర్ లేదని రమేష్‌కు రుణం ఇచ్చేందుకు తిరస్కరించారు. అప్పటికే రమేష్ బ్యాంక్‌కు కొంత అప్పు ఉండటం కూడా కారణమైంది. ఎన్ని ప్రయత్నాలు చేసినా బ్యాంక్ రుణం మాత్రం అందలేదు. దీంతో బాణాల రమేష్ సీఎం ప్రజావాణిలో అక్టోబర్‌లో విషయాన్ని వివరిస్తూ దరఖాస్తు చేసుకున్నారు. ప్రజావాణి అధికారులు బ్యాంకర్లతో సంప్రదింపులు జరిపి రుణం ఇప్పించారు. టెంట్ హౌస్ దుకాణం ద్వారా తనకు



స్వయం ఉపాధికి మార్గం దొరికిందనీ, ఆ ఆదాయం ద్వారా కుటుంబ పోషణ, సామాజిక కార్యక్రమాలు చేస్తానని రమేష్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి, దివ్య దేవరాజన్‌లు లబ్దిదారుడు బాణాల రమేష్ కు మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాభవన్‌లో శుక్ర వారం నిర్వహించిన ప్రజావాణికి 360 దరఖాస్తులు అందాయి. వాటిని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు, ప్రజావాణి ఇన్‌చార్జి డాక్టర్ జి.చిన్నారెడ్డి, ప్రత్యేక నోడల్ అధికారి దివ్య స్వీకరించారు. ఫిర్యాదు దారులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# సరస్వతీ పుష్కరాలకు అంచనాలు నివేదికలు అందచేయాలి

## అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, డిసెంబర్ 07 (తీన్మార్ న్యూస్): వచ్చే సంవత్సరం మే నెలలో నిర్వహించే సరస్వతీ పుష్కరాలు నిర్వహణకు అధికారులు అంచనాలు నివేదికలు అందచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో సరస్వతి పుష్కరాలు నిర్వహణపై రెవెన్యూ, దేవాదాయ, పంచాయతి రాజ్ సమాచార, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, మత్స్యశాఖ అధికారులతో సరస్వతి పుష్కరాల ఏర్పాట్లు పై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సుప్రసిద్ధ పుణ్య క్షేత్రం కాళేశ్వరంలో మే 15వ తేదీ నుండి 26 వ తేదీ వరకు 12 రోజుల పాటు పుష్కరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మే నెలలో నిర్వహించే సరస్వతి పుష్కరాలకు అధికారులు తమ తమ శాఖల ద్వారా చేపట్టాల్సిన పనులపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లకు సంబంధించిన అంచనాలను తయారు చేసి నివేదిక అందించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. పారిశుద్య కార్యక్రమాలు నిర్వహణకు ప్రత్యేక పారిశుధ్య కార్మికులను నియమించాలని డిపిఓ కు సూచించారు. గ్రామీణ మంచినీటి శాఖ ద్వారా పట్టంలోని ప్రధాన కూడళ్లు, గోదావరి, దేవాలయ పరిసర ప్రాంతాలలో సురక్షిత మంచి నీరు ఏర్పాటు చేయాలని సూచించారు. పుష్కర ఘాట్ల వద్ద తాత్కాలిక, శాశ్వత మరుగుదొడ్లు నిర్మించాలని తెలిపారు. భక్తులు స్నానాల కోసం నల్లాలు, మహిళలు బట్టలు మార్చుకునేందుకు ప్రత్యేక గదులను ఏర్పాటు చేయాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా కాళేశ్వరంలో అంతర్గత రోడ్లు తాత్కాలిక రోడ్లు నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు. సాంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించాలని డిపిఆర్వో ను ఆదేశించారు ఆర్ అండ్ బి ద్వారా ప్రధాన రహదారిని మరమ్మతులు చేయాలని రోడ్డు ఇరువైపులా ముళ్ళ పొదలను తొలగించాలని ఆదేశించారు. ఆర్టీసీ ద్వారా వివిధ జిల్లాల నుండి భక్తులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రత్యేక వైద్య కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అత్యవసర వైద్య సేవలకు మహాదేవ పూర్, కాటారం లలో ప్రత్యేక రూములు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి శాఖకు సంబంధించిన అధికారులు నిబద్ధతతో పనిచేసి 12 రోజుల పాటు జరిగే పుష్కరాలను విజయవంతం చేయాలన్నారు. గత పుష్కరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరంలో అన్ని ఏర్పాట్లను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిపిఓ నారాయణరావు, డిపిఆర్వో శ్రీనివాస్, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, దేవస్థానం ఈ ఓ మారుతి, తహసిల్దారులు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను యధావిధిగా రెగ్యులర్ చేయాలి

## – అధికారులకు తెలంగాణ వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ సమ్మె నోటీసు



హైదరాబాద్: వైద్యారోగ్యశాఖలో పని చేస్తున్న రెండవ ఏఎన్ఎంలు, ఈసీ ఏఎన్ఎంలు, అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏఎన్ఎంలు, వైద్య విధాన పరిషత్ ఏఎన్ఎంలు, హెచ్ఆర్డీ ఏఎన్ఎంలు, ఆర్సిహెచ్ ఏఎన్ఎంలు, ఇతర అన్ని రకాల ఏఎన్ఎంలను రాత పరీక్ష లేకుండా యధావిధిగా రెగ్యులర్ చేయాలని తెలంగాణ వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ డిమాండ్ చేసింది. లేకుంటే ఈ నెల 19 నుంచి "నిరవధిక సమ్మె" చేస్తామని హెచ్చరించింది. ఈ మేరకు శుక్రవారం కమిటీ నాయకులు రాష్ట్రంలోని ఉన్నతాధికారులను కలిసి సమ్మె నోటీసులిచ్చారు. కాంట్రాక్ట్ ఏఎన్ఎంల రాష్ట్ర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైద్యారోగ్య శాఖలో గత 20 సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్ఎంల సమస్యల పరిష్కారానికి వివిధ రూపాల్లో ఆందోళన పోరాటాలు, నిరవధిక సమ్మెలు జరిగాయని తెలిపారు. ఆ సందర్భంగా ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో సమ్మె సందర్భంగా ఏఎన్ఎంల న్యాయమైన సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం గతేడాది సెప్టెంబర్ 2న ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసిందనీ, ఈ కమిటీ ఏఎన్ఎంలతో చర్చించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, ఆ రిపోర్ట్ రాకుండానే డిసెంబర్ 29న పరీక్ష తేదీనీ ప్రకటించడం అన్యాయమన్నారు. దీంతో కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు తీవ్ర ఆందోళనలో ఉన్నారనీ, ప్రభుత్వం వెంటనే ఈ రాత పరీక్షను వాయిదా వేసి, త్రిసభ్య కమిటీ ఏఎన్ఎంలతో సమావేశమై న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న 6,000 మంది కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు విధులు బహిష్కరించి నిరవధిక సమ్మెలో పాల్గొనాలని తీర్మానించినట్టు తెలిపారు. ఇదే విషయాన్ని కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్‌కు, టిశాక్స్ ప్రాజెక్టు డైరెక్టర్‌కు, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్‌కు, ఇతర అధికారు లకు సమ్మె నోటీసులు ఇచ్చినట్టు తెలిపారు.' కాంట్రాక్ట్ ఏఎన్ఎంలకు రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేయాలి. కాంట్రాక్ట్ సర్వీస్ వెయిటేజీ 50 మార్కులు ఇవ్వాలి. వయోపరిమితిని ఎత్తివేయాలి. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. ఎక్స్‌గ్రేషియా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పిం చాలి. జనాభా ప్రాతిపదికన సబ్ సెంటర్‌లను పెంచాలి' అని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి పోరాట కమిటీతో చర్చలు జరిపి సమ్మెను నివారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర నాయకులు కె.యాద నాయక్, కె.సాయి రెడ్డి, జి రాజశేఖర్, ఈ.కిరణ్ రెడ్డి, మహాల, మధురిమ, మమత, ఏ.కవిత, కిరణ్మయి, ప్రియాంక, జ్యోతి, పద్మ, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

# మనుధర్మం మహిళా హక్కులకు వ్యతిరేకం

## – రోజురోజుకూ పెరుగుతున్న హింస
## – చట్టాలున్నా..అమలు కాని వైనం : ఐద్వా జాతీయ నాయకురాలు సుధా సుందరరామన్



హైదరాబాద్: 'ఇంటికే పరిమితమై ఉండాల్సిన మహిళలు.. ఇంటికే పరిమితం కావాలి..వారికి హక్కులేంటని అడిగేదే మనుధర్మం' అని ఐద్వా జాతీయ నాయకురాలు సుధా సుందరరామన్ అన్నారు. ఆ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని వీరనారి ఐలమ్మ భవన్‌లో 'స్త్రీలపై హింస–సామాజిక రుగ్మతలు' అనే అంశంపై అధ్యక్షులు ఆర్ అరుణజ్యోతి అధ్యక్షతన శుక్రవారం సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సుధా సుందరరామన్ మాట్లాడుతూ.. రోజురోజుకూ మహిళల, బాలికలపై హింస పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. నేరం చేసిన వారిని శిక్షించేందుకు చట్టాలున్నప్పటికీ అవి సరిగా అమలు కావడం లేదన్నారు. పాలకులు నేరస్థులకు కొమ్ముకాస్తున్న ఉదంతాలను అనేకం చూస్తున్నామని చెప్పారు. ప్రభుత్వాలు చట్టాలను సక్రమంగా అమలు చేస్తే.. నేరాలు తగ్గే అవకాశమున్నదన్నారు. అంబేద్కర్ మహిళల హక్కుల కోసం పోరాడారని గుర్తు చేశారు. వారి హక్కులను హరిస్తున్న మనుస్మృతిని ఆయన తగులబెట్టారని చెప్పారు. మహిళా వ్యతిరేక మనుధర్మాన్ని ఆర్ఎస్ఎస్, బీజేపీ తీసుకొచ్చేందుకు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. జాతీయ కోశాధికారి పుణ్యవతి మాట్లాడుతూ సమాజంలో అనాదిగా మహిళలపై చులకన భావం ఉందన్నారు. పురాణకాలంలోనే సీత దీన్ని ఎదిరించి భూమాత వద్దకు వెళ్ళి పోయిందని చెప్పారు. మహిళలు పని ప్రదేశాల్లో లైంగికదాడులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత బీజేపీ పాలకులు కుల, మత బేధాలను పెంచి పోషిస్తుండటంతో కుల దురహంకార హత్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వాటిపై ప్రభుత్వాలు చర్యలు తీసుకోవటంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. దాడులకు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు టి. జ్యోతి, రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, సహాయ కార్యదర్శులు బి. సరళ, కె.ఎస్. ఆశాలతతోపాటు వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట

## మహిళ సంఘాలకు రుణాలు పంపిణీ దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి



దేవరకద్ర,డిశంబర్ 07 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానయపల్లి గ్రామంలో మహిళలను కోటీశ్వరులను చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఇందిరా మహిళా శక్తి పథకం లో భాగంగా నేడు 38 మహిళ సంఘాలకు 4 కోట్ల 37 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలను (చెక్కును) మరియు నాటు కోళ్ల ఫామ్ కోసం 6లక్షల18 వేల (వడ్డీ లేని రుణం) చెక్కులను మహిళా సంఘాలకు పంపిణీ చేసి,ప్రభుత్వ ఆర్డర్ మేరకు విద్యార్థులకు యూనిఫామ్ కుట్టినందుకు గాను 1,68,000 రూపాయలను మరియు గతంలో ఎన్నడు లేని విధంగా మహిళ సంఘాల్లోని సభ్యుల ఇన్సూరెన్స్ కింద 1,80,714 రూపాయల చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే .. రాష్ట్రంలో మహిళలకు పెద్దపీత వేస్తూ వారిని లక్షధికారులను,కోటీశ్వరులను చేయడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్సు సౌకర్యం, రూ. 500 లకే సిలిండర్ ఇస్తున్నామని తెలిపారు. మహిళలను మహాలక్ష్మి గా ప్రజా ప్రభుత్వం గౌరవిస్తున్నదని, సమాజంలో సగభాగం ఉన్న మహిళలు సాధికారత సాధించే లక్ష్యంగా, ప్రజా ప్రభుత్వం అనేక ప్రణాళికలు తీసుకొని ముందుకు వెళుతున్నదని సూచించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు సాధికారత కల్పించాలని నిర్ణయించి, ఆదాయ వనరులు పెంచుకోవడానికి ప్రోత్సహిస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు. గ్రామీణ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం అయ్యేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తుందని కోరారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 65 లక్షల మంది ఉన్న డ్వాక్రా మహిళా సభ్యులను కోటి వరకు పెంచాలని ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. మహిళలను ఆర్థికంగా ప్రోత్సహించాలని మా ప్రభుత్వము ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందించాలని నిర్ణయం తీసుకున్నదని తెలిపారు. మహిళా సమాఖ్యల వ్యాపార వృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం శిల్పారామంలో ఇందిరా మహిళ శక్తి బజార్ ను ప్రారంభించిందని సూచించారు. మహిళా సాధికారతలో భాగంగా మన ప్రభుత్వం స్కూల్ యూనిఫామ్ లను కుట్టే బాధ్యత, ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాల బాధ్యతలను ఐకేపీకి అప్పగించిందని, ఇందిరా శక్తి పథకం'లో పెరటికోళ్ల పెంపకం, ఇందిరా డెయిరీ, మిల్క్‌పార్లర్లు, ఈవెంట్ మేనేజ్మెంట్, మహిళ క్యాంటీన్ తదితర వినూత్న పథకాలతో మహిళలను వ్యాపార రంగంలో ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. మహిళ సంఘాల సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని వ్యాపార రంగంలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు మహిళలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 20 తర్వాత ఎప్పుడైనా సమ్మెలోకెళ్తాం

## – తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ



హైదరాబాద్: పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ విమర్శించారు. ఈ నెల 20 తర్వాత ఎప్పుడైనా సమ్మెలోకెళ్తామని ప్రకటించింది. హైదరాబాద్ లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో జేఏసీ సమావేశం జరిగింది. అందులో జేఏసీ ముఖ్య నాయకులు పాలడుగు భాస్కర్ (సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), ఎం.ఎన్. అరుణ్ కుమార్ (టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి), జటంకి వెంకన్న (ఐఎఫ్‌టీయూ), బింగి గణేష్ (కారోబార్, బిల్ కలెక్టర్ల సంఘం) మాట్లాడారు. పంచాయతీ కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం స్పందించకుంటే 20 తర్వాత రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ నెల 7న ప్రతిపక్ష పార్టీల ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాన్ని అందించాలనీ, 13న చలో హైదరాబాద్ (ఇందిరా పార్కు వద్ద) మహాధర్నా నిర్వహించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జేఏసీ నాయకులు చాగంటి వెంకటయ్య, గ్యార పాండు, పైళ్ళ గణపతిరెడ్డి, పొట్ట యాదమ్మ (సీఐటీయూ), టి. నర్సింహారెడ్డి, మల్లయ్య (ఏఐటీయూసీ), వెంకట్, వెంకట్రాములు (టీయూసీఐ) తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులకు ఆహ్వానం



మల్హర్ రావు : మండలంలో దుబ్బపేటలోని కేజీబీవీలో తాత్కాలిక ప్రాతిపాదికన గెస్ట్ లెక్చరర్లుగా పని చేయడానికి ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రత్యేకాధికారి కొండ్ర మహేశ్వరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు కేజీబీవీలోని సీఆర్టీ హింది, సీఆర్టీ ఇంగ్లిష్, సీఆర్టీ సోషల్ స్టడీస్, పీజీసీఆర్లో నర్సింగ్లో బోధించడానికి గెస్ట్ లెక్చర్లుగా పని చేయడానికి ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. నర్సింగ్ పోస్టుకు బీఎస్సీ నర్సింగ్, ఇంగ్లిస్, హిందీ, సోషల్ స్టడీస్ బోధించడానికి డిగ్రీతో పాటు బీఈడీ చేసిన మహిళలు ఈ నెల 10లోగా కళాశాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సీఆర్ టీలకు రూ. 18 వేలు, పీజీసీఆర్ టీకి రూ. 23 వేల వేతనం ఉంటుందని తెలిపారు.

# వందేళ్ల చరిత్ర కలిగిన ప్రాజెక్ట్ నిజాంసాగర్..

## – మంత్రి జూపల్లి కృష్ణారావు
## – టూరిజం ప్రమోషన్ లో భాగంగా నిజాంసాగర్ సందర్శన



నిజాంసాగర్ : వందేండ్ల చరిత్ర కలిగిన నిజాంసాగర్ పర్యాటకానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పర్యాటక ప్రమోషన్ లో భాగంగా మంత్రి జూపల్లి కృష్ణారావు నిజాంసాగర్ ప్రాజెక్టు ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిజాంసాగర్‌లో ప్రాచీన కట్టడాలైన, గోల్ బంగ్లా, గుల్‌గస్తీ బంగ్లా, వీఐపీ గార్డెన్, స్విమ్మింగ్ పూల్ కట్టడాలను జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావుతో కలిసి పరిశీలించారు. పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను సంబంధిత అధికారులతో ఆయన చర్చించారు. నిజాంసాగర్ జాలాశాయంతో పాటు పరిసరాల ప్రాంతాల అభివృద్ధికి 12 ఎకరాల స్థలాన్ని పర్యాటక అభివృద్ధి సంస్థకు రెవిన్యూ శాఖ అప్పగించినట్లు అధికారులు మంత్రికి వివరించారు. ప్రాజెక్ట్ సందర్శనకు వచ్చే పర్యాటకులకు జలాశయంలో ఆహ్లాదం కోసం బోటింగ్, జలాశయం దిగువన కాటేజీలు, ఉద్యానవనం, చిన్న పిల్లల పార్కు సౌకర్యాలు అందుబాటులో తీసుకువచ్చేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు ఆయన సూచించారు. అనంతరం నిజాసాగర్ హైడ్రో పవర్ స్టేషన్ ను సందర్శించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల వర ప్రదాయిని నిజాంసాగర్ ప్రాజెక్టు పర్యాటక ప్రదేశాలు అద్భుతంగా ఉందని, వందేండ్లు గడిచిన చెక్కుచెదరలేదని ఆయన అన్నారు. మూడు కాలాలు ఎప్పుడు నిండుకుండలా ఉన్న నిజాంసాగర్ జలాశయం పర్యాటక అభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ– ప్రైవేట్ భాగస్వామ్యంతో ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు త్వరలోనే నూతన పర్యాటక పాలసీ అమల్లోకి తెస్తామని వెల్లడించారు. నిజాంసాగర్ హైడ్రో పవర్ స్టేషన్ లో 10 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని, త్వరలోనే డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క తో చర్చించి, దీన్ని పూర్తిగా ఆధునికరి స్తామని ఆయన పేర్కొన్నారు.

# సాయుధ దళాల పతాక దినోత్సవ ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్



కంఠేశ్వర్: సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రాంతీయ సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి చేపట్టిన ర్యాలీని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జెండా ఊపి ప్రారంభించారు. మాజీ సైనికులు, సైనికులు, వారి కుటుంబాల సంక్షేమం కోసం ఉద్దేశించిన సహాయ నిధికి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ సీ సీ క్యాడెట్లు, ఆర్మీ అధికారులు, సిబ్బంది జిల్లా పాలనాధికారికి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, గౌరవ వందనం సమర్పించారు. అదనపు కలెక్టర్ అంకిత్ తో పాటు కలెక్టరేట్ లోని వివిధ శాఖల ఉద్యోగులు సైనిక సంక్షేమ నిధికి తమవంతుగా విరాళాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశ రక్షణ కోసం సాయుధ దళాలకు చెందిన సైనికులు తమ ప్రాణాలను లెక్క చేయకుండా కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ, రేయింబవళ్లు శ్రమిస్తున్నారని అన్నారు. వారి కృషి వల్లే మనమంతా ప్రశాంత వాతావరణంలో దైనందిన జీవనాలు వెళ్లదీస్తున్నామని అన్నారు. సైనికుల త్యాగాలను ప్రతి పౌరుడు గుర్తిస్తూ, వారి పట్ల, వారి సేవల పట్ల గౌరవభావంతో మెలగాలని, సాయుధ దళాలకు మద్దతుగా నిలువాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సైనిక సంక్షేమ శాఖ ఇంచార్జ్ అధికారి రమేష్, కార్యాలయ సిబ్బంది సులేమాన్, బదాం గంగామోహన్, ఉమేర్, మాజీ సైనికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.ప్రసాద్, కార్యదర్శి బి.రవికాంత్, యం.దివాకర్ రెడ్డి, గుజరాతీ మోహన్, అబ్రహం, సుజాత, సరస్వతి, లలిత, లక్ష్మీ, జయశ్రీ, కామారెడ్డి జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు పాపిరెడ్డి, ఉపాధ్యక్షులు సాయిరెడ్డి, మాజీ సైనికుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# హమాలీ కూలిపనులను అడ్డుకోవడం మానవత్వం కాదు

**--- రెక్కాడితే గాని డొక్కాడని బ్రతుకులు మావి**

**--- అర్హత లేని వారికి పని కల్పించాలని కాంట్రాక్టర్ పై ఒత్తిడి చేస్తున్న సీఐటీయూ అధ్యక్షుడు యర్రా శ్రీకాంత్ పై చర్యలు తీసుకోవాలి**

ఖమ్మం : ఖమ్మం నగరంలోని ఎఫ్.సి.ఐ గోదాంలో గత 15 సంవత్సరాలుగా హమాలీ కూలీలుగా పనిచేస్తున్నామని, మాకు పని దొరకకుండా సి.ఐ.టి.యు నాయకులు అడ్డుకుంటున్నారని ఇది మానవత్వం కాదని, రెక్కాడితే గాని డొక్కాడని బ్రతుకులు మావి, హమాలీల మధ్య గొడవలు సృష్టించి అన్యాయం చేస్తున్నారని ఎఫ్.సి.ఐ గోడం హమాలీలు ఆవేదనను వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఖమ్మంలోని ఎప్.సి.ఐ లో కాంట్రాక్టు, కూలీలుగా గత 15 సంవత్సరాలుగా పనిచేయుచున్నామన్నారు. ఐ.ఎన్.టి.యు.సి ట్రేడ్ యూనియన్ లో అనుబంధంగా ఉంటున్నామన్నారు. సదరు కాంట్రాక్టర్ అందరితో పాటు మాకు కూడా పనులు కల్పిస్తున్నాడని అక్కసుతో అతనిపై కక్ష కట్టి సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షుడు యర్రా శ్రీకాంత్ అర్హతలేని 30మందిని పనిలోకి తీసుకోవాలని అతనిపై ఒత్తిడి చేస్తున్నాడని ఆరోపించారు. అదే విధంగా పనిచేస్తున్న మాకు దిగుమతులు జరగకుండా ఐ.ఎన్.టి.యు.సి, సి.ఐ.టి.యు ల మధ్య గొడవలు సృష్టిస్తూ లారీలను వేరే గోడానికి మళ్ళిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనికి ఆటంకం కలిగించే విధంగా నిత్యం టెంటు వేసి ధర్నాలు చేసి కాంట్రాక్టర్ ను పనిచేయకుండా అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బయట ఎక్కడా లేని రేట్లు ఒప్పుకోమని ఇబ్బంది పెడుతున్నార న్నారు. ఈ విషయంలో ఐ.ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు, నగర అధ్యక్షులు నరాల నరేష్, సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు యర్రా శ్రీకాంత్ ఆధ్వర్యంలో సమావేశం జరిగి తీర్మానం చేసుకున్నప్పటికీ దానికి కట్టుబడి ఉండకుండా బయటికు వచ్చి కాంట్రాక్టర్, హమాలీలు, కూలీల మధ్య విభేదాలు సృష్టించి మాకు అన్యాయం చేస్తున్న యర్రా శ్రీకాంత్ పై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎల్ది సురేష్, రంజిత్, వీరబాబు, వీరేష్, ఏడుకొండలు, మురళీకృష్ణ, కాంట్రాక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# ఓరుగల్లులో వణుకుతున్న జనం

## దోపిడీలు..హత్యలు... మానభంగాలు

వరంగల్: వరంగల్.. ప్రశాంతతకు మారుపేరు. కానీ అది ఒకప్పుడు. ఇప్పుడు సీన్ మారింది. కారణాలు ఏమైనా క్రైమ్ రేట్ పెరిగిపోతోంది. హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు, దొంగతనాలతో ఓరుగల్లు ప్రజలు వణికిపోతున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఘటనలు జరగడంతో భయాందోళనకు గురవుతున్నారు.వరంగల్ నగర రూపురేఖలు మారిపోతున్నాయి. ఊహించని విధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. తెలంగాణలో హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరం కావడంతో.. ప్రభుత్వం వరంగల్‌పై ఫోకస్ పెట్టింది. భారీగా నిధులు కేటాయిస్తూ.. అభివృద్ధి వైపు అడుగులు వేయిస్తోంది. ఈ నేపథ్యంలో.. వరుసగా జరుగుతున్న నేరాలు చర్చనీయాంశంగా మారాయి.ఇటీవల వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో హత్యలు, దోపిడీలు, దొంగతనాలు జరుగుతున్నాయి. గతంలో జరిగినా.. వాటిని పోలీసులు ఛేదించారు. కానీ.. ఇటీవల జరుగుతున్న నేరాలు పోలీసులకు సవాల్‌గా మారాయి. ఎవరు ఎందుకు హత్య చేస్తున్నారో.. ఎవరిని చేస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. కొన్నిసార్లు అసలు హతుడు ఎవరు.. నిందితుడు ఎవరనేది కనుక్కోవడం సవాల్‌గా మారింది.

**ఇటీవల జరిగిన హత్యలు..**

ఈనెల 3న హనుమకొండ శ్రీనగర్ కాలనీకి చెందిన రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ రాజమోహన్‌ను.. అత్యంత దారుణంగా చంపేశారు. తన కారులోనే తాళ్లతో కట్టేసి కత్తులతో పొడిచి హత్య చేశారు.

ఈనెల 3న కాజీపేటకు మాలకొండయ్య అనే 70 ఏళ్ల వృద్ధుడిపై కత్తితో దాడి జరిగింది. దుండగులు మాలకొండయ్య కొడుకుపైనా పెట్రోల్ ప్యాకెట్లను విసిరారు. ఇది పక్కగా ప్లాన్ ప్రకారం జరిగినట్లుగా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల పరకాల మండలంలోని కౌకొండ గ్రామానికి చెందిన మేకల యుగంధర్(35)ను అత్యంత దారుణంగా గొడ్డళ్లతో నరికి చంపారు. చెన్నారావుపేట మండలం పదహారు చింతల్‌తండాలోని బానోతు శ్రీనివాస్ (40) బానోతు సుగుణ(35) దంపతులను ఓ యువకుడు దారుణందా నరికి చంపాడు. దీనికి ప్రేమ, పెళ్లి కారణం. గత ఏడాది డిసెంబర్‌లో కాజీపేటలోని రహమత్‌నగర్‌కు చెందిన కన్నె విజయ(68)ను హత్య చేశారు. ఇంటికి సమీపంలో రోడ్డుపై ఆమె విగతజీవిగా పడి ఉంది.

బ్యాంక్ చోరీ..రాయపర్తి ఎస్‌బీఐ బ్యాంకులో భారీ చోరీ జరిగింది. బ్యాంకులోని లాకర్లు తెరిచి రూ.19 కోట్లు విలువ చేసే బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. ఆధారాలు దొరక్కుండా సీసీ కెమెరాల హార్డిస్క్ కూడా ఎత్తుకెళ్లిపోయారు.

అత్యాచారం.. హనుమకొండకు సమీపంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన సుమన్ అనే యువకుడు.. జులై 20న ఎనిమిదేళ్ల బాలికపై లైంగికదాడి చేసేందుకు ప్రయత్నించాడు. భయాందోళనకు గురైన బాలిక దుండగుడి చేతిని కొరికి తప్పించుకుంది. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు.కారణాలు ఏంటీ.. ఇటీవల జరిగిన, గతంలో జరిగిన హత్యలకు ప్రధానంగా మూడు కారణాలు ఉన్నట్టు పోలీసులు అభిప్రాయపడుతున్నారు. ఎక్కువగా ఆర్థికపరమైన వివాదాలతోనే నేరాలు జరుగుతున్నాయని.. ఓ ఏసీపీ 'హిందుస్తాన్ టైమ్స్ తెలుగు'తో చెప్పారు. ఆ తర్వాత అక్రమ సంబంధాలు, ప్రేమ వ్యవహారాల కారణంగా క్రైమ్ జరుగుతున్నట్టు వివరించారు. వీటి కట్టడికి చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు

# నిజాం సాగర్ కు పూర్వ వైభవం తీసుకువస్తాం

**- పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం**

**- టూరిజం ప్రమోషన్ లో భాగంగా నిజాం సాగర్ ప్రాజెక్ట్ ను సందర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు**

వందేండ్ల చరిత్ర కలిగిన నిజాంసాగర్ పర్యాటకానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పర్యాటక ప్రమోషన్ లో భాగంగా మంత్రి జూపల్లి కృష్ణారావు నిజాంసాగర్ ప్రాజెక్టు ను సందర్శించారు. నిజాంసాగర్‌లో ప్రాచీన కట్టడాలైన గోల్‌బంగ్లా, గుల్‌గస్తీ బంగ్లా, వీఐపీ గార్డెన్, స్విమ్మింగ్ పూల్, తదితర కట్టడాలను జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావుతో కలిసి పరిశీలించారు. పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను సంబంధిత అధికారులతో చర్చించారు. నిజాంసాగర్ జాలాశాయంతో పాటు పరిసరాల ప్రాంతాల అభివృద్ధికి 12 ఎకరాల స్థలాన్ని పర్యాటక అభివృద్ధి సంస్థకు రెవిన్యూ శాఖ అప్పగించినట్లు అధికారులు మంత్రికి వివరించారు. ప్రాజెక్ట్ సందర్శనకు వచ్చే పర్యాటకులకు జలాశయంలో ఆహ్లాదం కోసం బోటింగ్, జలాశయం దిగువన కాటేజీలు, ఉద్యానవనం, చిన్న పిల్లల పార్కు తదితర సౌకర్యాలు అందుబాటులో తీసుకువచ్చేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. అనంతరం నిజాజంసాగర్ హైడ్రో పవర్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ? ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల వర ప్రదాయిని నిజాంసాగర్ ప్రాజెక్టు పర్యాటక ప్రదేశాలు అద్భుతంగా ఉందని, వందేండ్లు గడిచిన చెక్కుచెదరలేదని అన్నారు. మూడు కాలాలు ఎప్పుడు నిండుకుండలా ఉన్న నిజాంసాగర్ జలాశయం పర్యాటక అభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు ప్రభుత్వ- ప్రైవేట్ భాగస్వామ్యంతో పీపీపీ) ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు త్వరలోనే నూతన పర్యాటక పాలసీ అమల్లోకి తెస్తామని వెల్లడించారు. నిజాంసాగర్ హైడ్రో పవర్ స్టేషన్ లో 10 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని, త్వరలోనే డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క తో చర్చించి, దీన్ని పూర్తిగా ఆధునీకరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశిష్ సాంగ్వాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, నీటి పారుదల శాఖ అధికారులు, పర్యాటక శాఖ అధికారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఫాతిమా ఆర్ఓబీ పనుల్లో తీవ్ర జాప్యం

**- అత్యంత పొడమైన ఆర్ఓబీ నిర్మాణం**

**- ఏడేండ్లయినా పూర్తికాని వైనం**

**- రైల్వే శాఖ తీరుపై అసంతృప్తి**

**- రూ.78 కోట్లతో చేపట్టిన పనులు**



వరంగల్: హన్మకొండ-కాజీపేట రైల్వేలైన్ మధ్యనున్న ఫాతిమానగర్ వద్ద అత్యంత పొడవైన రైల్వే ఓవర్ బ్రిడ్జి(ఆర్ఓబీ) నిర్మాణానికి ఏడేండ్ల క్రితం పనులు ప్రారంభించారు. ఇప్పటికీ పూర్తికాలేదు. నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యం నెలకొంది. ఆర్ఓబీ నిర్మాణానికి నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం 2017లో రూ.78కోట్లు మంజూరు చేసింది. ఈ పనులను రెండేండ్లలో పూర్తి చేయాల్సి ఉంది. ప్రధానంగా దక్షిణ మధ్య రైల్వే అధికారులు తీవ్ర జాప్యం చేయడం ఈ ఆర్ఓబీ నిర్మాణానికి ప్రతిబంధకంగా మారింది. ఈ సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోక పోవడంతో నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతున్నట్టు స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ అంటున్నారు. ఆర్ఓబీ నగరానికి నడిఒడ్డున ఉండటంతో నిత్యం ట్రాఫిక్ రద్దీ ఏర్పడి నగరవాసులకు ఇబ్బంది కరంగా మారింది. కాబట్టి బ్రిడ్జి త్వరగా నిర్మించి వాహనదారుల కష్టాలు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు. కాజీపేట-బల్లార్ష రైల్వేలైన్ మీదుగా 1970లో నిర్మించిన ప్రస్తుత ఫాతిమానగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ) నగరంలో పెరిగిన ట్రాఫిక్ రద్దీకనుగుణంగా లేదు. నాటి జనాభాతో పోల్చితే గ్రేటర్ వరంగల్ నగర జనాభా పెరిగింది. వాహనాలు పెరిగి తీవ్ర ట్రాఫిక్ రద్దీతో నగరవాసులు సతమతమవుతున్నారు. దాంతో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పాత బ్రిడ్జికి సమాంతరంగా మరోరైల్ ఓవర్ బ్రిడ్జిని (ఆర్ఓబీ) నిర్మించడానికి రూ.78కోట్లతో నాటి సీఎం కేసీఆర్ 2017 అక్టోబర్ 22న శంకుస్థాపన చేశారు. ఈ నిర్మాణాన్ని డిసెంబర్ 31, 2021లో పూర్తి చేయాల్సి ఉండగా.ఇప్పటివరకు పూర్తి కాలేదు. పలు సందర్భాల్లో ప్రస్తుతం ఉన్న ఆర్ఓబీపై ప్రమాదం జరిగితే రెండువైపులా ట్రాఫిక్‌కు గంటల పాటు అంతరాయం ఏర్పడుతుంది.

# కొత్త పంథాలు వెతుక్కుంటున్న సైబర్ నేరగాళ్లు

హైదరాబాద్: రోజుకో కొత్త రకం నేరాలతో సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. ఏదో ఒకరకంగా నమ్మించి వారి బ్యాంక్ అకౌంట్స్ పూర్తిగా ఖాళీ చేసేస్తున్నారు. ఈ విషయాల పట్ల సరైన అవగాహన లేకపోవడంతో బాగా చదవుకున్న వారు కూడా సైబర్ నేరగాళ్ల బుట్టలో పడి లక్షలు, కోట్లు కోల్పోతున్నారు. దీనికి సంబంధించి నిత్యం వార్తా కథనాలను మనం చూస్తూనే ఉన్నాం.. ట్రాయ్‌తో పాటు పోలీసులు సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేసేందుకు ఆన్‌లైన్ వేదికగా పలు అవగాహన కార్యక్రమాలను సైతం చేపడుతోంది. మరి ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్న సైబర్ నేరాలకు సంబంధించిన సమాచారం మీ కోసం.. మీ ఫోన్ కనెక్టివిటీని నిలిపివేయాలని ఫోన్ చేసారు అంటే, దయచేసి స్పందించకండి. ఇది ఒక స్కామ్. ఈవటఇలీ నుండి మీకు ప్యాకేజీ గురించి ఫోన్ చేసి, 1 నొక్కమని అడిగితే, దయచేసి స్పందించకండి. ఇది ఒక స్కామ్. పోలీస్ ఆఫీసర్ మీతో మీ ఆధార్ గురించి మాట్లాడితే, దయచేసి స్పందించకండి. ఇది ఒక స్కామ్.

మీరు 'డిజిటల్ అరెస్టు'లో ఉన్నారని చెప్పారు అంటే, దయచేసి స్పందించకండి. ఇది ఒక స్కామ్. మీ ప్యాకేజీ లేదా మీరు పంపిన ప్యాకేజీ లో మత్తు పదార్థాలు ఉన్నాయని చెప్పితే, దయచేసి స్పందించకండి. ఇది ఒక స్కామ్. మీకు "ఎవరికైనా చెప్పకు" అని చెప్పారు అంటే, వినకండి. సైబర్ క్రైమ్ పోలీసులకు 1930 నెంబర్‌కు సమాచారం ఇవ్వండి. వాట్సాప్ లేదా ూటూ ద్వారా సంప్రదించినా, దయచేసి స్పందించకండి. ఇది ఒక స్కామ్. మీ జఖఎ ఎఅకి డబ్బులు పంపినట్లు చెప్పి, వాటిని తిరిగి అడిగితే, దయచేసి స్పందించకండి. ఇది ఒక స్కామ్. మీ కారు లేదా సోఫా కొనేందుకు ఆర్మీ లేదా అఖీఖఈ నుండి ఫోన్ చేసి, వారి ఐడీ కార్డు చూపితే, దయచేసి స్పందించకండి. ఇది ఒక స్కామ్. స్విగ్గీ లేదా జొమాటో నుండి ఫోన్ చేసి మీ చిరునామాను కన్ఫర్మ్ చేయమని అడిగితే, దయచేసి స్పందించకండి. ఇది ఒక స్కామ్. ఆర్డర్ లేదా రైడ్ రద్దు చేసేందుకు ూఖ అడిగితే, దయచేసి స్పందించకండి. ఏ సమయంలో అయినా ూఖ ని ఎవరితోనూ పంచుకోకండి. మీకు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఎలాంటి వీడియో కాల్స్ కి జవాబు ఇవ్వకండి.ఇందులో చిక్కుకున్నట్లైతే, మీ ఫోన్ ఆపి ఆ నంబర్‌ను బ్లాక్ చేయండి.

పోలీసు, అఃఎ, ఇఆ, ఎ డిపార్ట్‌మెంట్ నుండి వచ్చిన నోటీసులు ఉన్నా, ఆఫ్‌లైన్‌లో ధృవీకరించండి. మీకు సమన్స్ అని కోర్ట్ నుంచి పంపించామని చెప్పినప్పుడు, అది నిజమని చెప్తే, కోర్ట్ ప్రాసెస్ సర్వర్ ద్వారా లేదా రిజిస్టర్డ్ పోస్టులో పంపమని అడగండి. మీకు పోలీసు స్టేషన్ నుండి ఫోన్ వస్తే, స్థానిక పోలీసు స్టేషన్ వద్ద సర్వ్ చేయమని చెప్పండి. మీ డెబిట్/క్రెడిట్ కార్డ్ వివరాలను ఎవరితోనూ పంచుకోకండి. స్పామ్ లేదా ఫ్రాడ్ అని గుర్తించిన కాల్స్‌ని అవాయిడ్ చేయండి.

ఎవరైనా అత్యవసర పరిస్థితి లేదా ఇబ్బందులు అని చెప్పి, డబ్బులు పంపమని అడిగితే, దయచేసి వారి కుటుంబ సభ్యులను కాల్ చేసి ధృవీకరించండి. లేకుంటే, మీరు స్వయంగా ఆ స్థలానికి వెళ్ళండి.

"షేరు/స్టాక్ లేదా క్రిప్టోకరెన్సీ కొనడానికి" ఎవరైనా కాల్ చేయడాన్ని ఎప్పుడూ అంగీకరించకండి. వర్క్ ఫ్రమ్ హోమ్ జాబ్ అంటూ వచ్చే కాల్స్/సందేశాలకి స్పందించకండి. రాత్రి సమయంలో మీరు ఇబ్బందిలో ఉన్నట్లు చెప్పి, బంధువులు లేదా స్నేహితులు సాయం కోరినప్పుడు, ముందుగా కూల్‌గా ఆ పరిస్థితిని అంచనా వేయండి. రుణాలు యాప్‌లు మిమ్మల్ని బానిస చేయవచ్చు వారిపట్ల ష్ట్రబిబిజూబః://ఇఎఎవతీఇతీతిఎవ.ఐనీల.తిని/ ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు పోలీసులు. ఏ కోర్టు, పోలీసు స్టేషన్ లేదా ప్రభుత్వ నిఘా ఏజెన్సీ కాల్ చేసి, నేరుగా మీకు సమాచారం ఇవ్వలేదు. ఇలాంటి వాటి పట్ల కనీస అవగాహన పెంచుకుంటేనే సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఉండవచ్చని సూచిస్తున్నారు సైబర్ క్రైమ్ పోలీసులు.

# కర్ణాటక కాంగ్రెస్ లో వార్...

బెంగళూరు: కర్ణాటకలో మళ్లీ మొదలైంది.. బిజెపి ఆశగా ఎదురుచూస్తోంది.. ఏదైనా జరగడానికి ఆస్కారం ఉందట..మహారాష్ట్రలో గెలిచి బిజెపి ఉత్సాహంగా ఉంది. అంతకుముందు హర్యానాలో విజయం సాధించి తొడలు కొడుతోంది. మొత్తంగా చూస్తే బిజెపి దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాలలో (భాగస్వామ్య పార్టీలతో కలిసి) అధికారాన్ని ఏలుతోంది.చైతన్యవంతమైన ప్రాంతంగా.. విద్యాధికులు అధికంగా ఉన్న ప్రాంతంగా దక్షిణ భారతదేశానికి పేరు ఉంది. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో దక్షిణాది రాష్ట్రాలలో ప్రముఖంగా పేరుపొందిన కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. అంతకుముందు ఇక్కడ బిజెపి అధికారంలో ఉంది. అయితే బిజెపి పరిపాలన కాలంలో చోటుచేసుకున్న అవకతవకలను ప్రజలకు సంపూర్ణంగా వివరించడంలో కాంగ్రెస్ శ్రేణులు విజయవంతమయ్యాయి. దీంతో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చింది. సహజంగానే అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువగా ఉండే కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి ఎవరు? అనే ప్రశ్న తలెత్తింది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య రకరకాల చర్చలు జరిగిన తర్వాత చివరికి సిద్ధరామయ్య వైపు పార్టీ అధిష్టానం మొగ్గు చూపింది. అయితే సిద్ధరామయ్య పరిపాలన కాస్త మెరుగ్గానే కనిపించినప్పటికీ.. ముడా కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ప్రతిపక్ష భారతీయ జనతా పార్టీ దీనిని పదే పదే ప్రస్తావించడం మొదలుపెట్టింది. ఏకంగా రాష్ట్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేసింది. పనిలో పనిగా కేంద్ర దర్యాప్తు సంస్థలకు కూడా ఫిర్యాదు చేశారు. అయితే గవర్నర్ సిద్ధరామయ్యను విచారించడానికి లోకాయుక్త కు అనుమతి ఇవ్వడంతో కలకలం చెలరేగింది. ఇక అప్పటినుంచి కాంగ్రెస్ పార్టీలో కనిపించని ముసలం మొదలైంది.ఇది ఎక్కడిదాకా దారి తీస్తుందో తెలియదు కాని.. ప్రస్తుతానికి అయితే కర్ణాటక కాంగ్రెస్ లో పరిస్థితి నివురు గప్పిన నిప్పులాగా ఉంది. ఏ క్షణానైనా ఏదైనా జరగొచ్చనే సంకేతాలను బిజెపి నాయకులు ఇస్తున్నారు. వీటికి తగ్గట్టుగానే కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా అడుగులు వేయడం ఆ పార్టీ కార్యకర్తలను ఇబ్బందికి గురి చేస్తోంది. కర్ణాటక కాంగ్రెస్ లో అంతర్గత పోరు అంతకంతకు పెరుగుతు న్నట్టు తెలుస్తోంది. పార్టీ కోసం శ్రమించిన వారిని అధిష్టానం పట్టించు కోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఐటీవల డీకే శివకుమార్ ఒక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓ విలేఖరి.. "మీరు పార్టీ కోసం ఎంతో కష్టపడ్డారు. ప్రారంభం నుంచి కాంగ్రెస్ పార్టీకి వీర విధేయుడుగా ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లో పార్టీ కోసం తీవ్రంగా కష్టపడ్డారు. ఇప్పుడు డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పదవితోనే సరిపుచ్చు కుంటున్నారు. జీవితాంతం ఇలానే ఉంటారా" అని ప్రశ్నించగా.. "సిద్ధరామయ్యతో నాకు ఒక అవగాహన ఉంది. జీవితాంతం నేను డిప్యూటీ చీఫ్ మినిస్టర్ గా ఉండలేను. ఆ విషయాన్ని ఇప్పుడు చర్చించలేనని" శివకుమార్ వ్యాఖ్యానించారు. దీంతో శివకుమార్ చేసిన వ్యాఖ్యలు కర్ణాటక రాజకీయాలలో సంచలనంగా మారాయి. కన్నడ మీడియాలో వస్తున్న వార్తల ప్రకారం 50:50 ప్రకారం సిద్ధరామయ్యతో డీకే శివకుమార్ అధికారాన్ని పంచుకుంటా రని.. దీనికి సంబంధించి ఒప్పందాలు జరిగాయి కాబట్టే నాడు సిద్ధరామయ్య ముఖ్యమంత్రి అవుతుంటే డీకే శివకుమార్ ఒప్పుకోలేదని తెలుస్తోంది. అయితే శివకుమార్ చేసిన వ్యాఖ్యలను సిద్ధరామయ్య ఖండించారు. అంతేకాదు ఇలాంటి ఒప్పందాలు కాంగ్రెస్ పార్టీలో ఉండవని..ఒకవేళ అలాంటివి గనుక ఉంటే పార్టీలో మేము ఎందుకని హోంశాఖ మంత్రిపరమేశ్వర వ్యాఖ్యానించారు. ఓ వైపు మోడీ అదానికి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ ఆందోళనలు చేస్తుంటే.. కర్ణాటకలో ముఖ్యమంత్రి పదవి కోసం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య ప్రచ్ఛన్న యుద్ధం సాగుతుండడం విశేషం.

# మార్చి నుంచి ఫ్రీ కరెంట్

వరంగల్: తెలంగాణలో 2023 నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చింది. ఆరు గ్యారంటీ హామీలతో ప్రజలను ఆకట్టుకుంది. దీంతో పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై ఆగ్రహంగా ఉన్న ఓటర్లు.. కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. దీంతో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి మహిళలు ఉచిత ఆర్టీసీ బస్సు, రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తోంది. రూ.2 లక్షల వరకు రైతుల పంట రుణాలు మాఫీ చేశారు. అయితే అనేక హామీలు ఇంకా నెరవేర్చాల్సి ఉంది. ఇదిలా ఉంటే.. ఉచిత విద్యుత్‌పై తాజాగా ప్రభుత్వం కీలక అప్‌డేట్ ఇచ్చింది. రేషన్ కార్డు ఉన్నవారికి 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ అందిస్తోంది. తాజా అప్‌డేట్ ప్రకారం.. 200 యూనిట్లకు విద్యుత్ వినియోగం మించితే.. ఆ తర్వాత నెల నుంచి సబ్సిడీ వర్తించదు.తెలంగాణలో 2023 డిసెంబర్ 7న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. మార్చి నెల నుంచి ఉచిత విద్యుత్ పథకం అమలులోకి వచ్చింది. గృహజ్యోతి ద్వారా తెల్ల రేషన్‌కార్డు ఉన్నవారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తోంది. ఒక్క జీహెచ్‌ఎంసీ పరిధిలోనే 10.52 లక్షల మంది లబ్ధి పొందుతున్నారు. 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించిన వారికి జీరో బిల్లు జారీ చేస్తున్నారు. అయితే జీహెచ్‌ఎంసీలో నవంబర్ నాటికి లబ్ధిదారుల సంఖ్య 20.71 లక్షలకు పెరిగింది. డిసెంబర్‌లో జారీ చేసిన జీఓ విద్యుత్ బిల్లులు కోటి దాటుతాయని అధికారులు పేర్కొంటున్నారు. అయితే జీహెచ్‌ఎంసీ పరిధిలో మరో 2 లక్షల మంది అర్హత ఉన్నా.. వినియోగం అధికంగా ఉన్న కారణంగా లబ్ధి పొందలేక పోతున్నారు. బంజారాహిల్స్ సర్కిల్ పరిధిలో లబ్ధిదారులు తక్కువగా ఉన్నారు. కేవలం 36,657 మంది మాత్రమే లబ్ధి పొందుతున్నారు. అయితే వినియోగం ఎక్కువగా ఉన్న కారణంగానే వీరు లబ్ధిపొందడం లేదు. ఈ నేపథ్యంలో అర్హత ఉన్నవారు విద్యుత్ వినియోం తగ్గించుకుంటే ఉచిత విద్యుత్ పొందే అవకాశం ఉంటుందని అధికారులు సూచిస్తున్నారు.

# పది రోజుల్లో ముగ్గురు...

హైదరాబాద్: చదువుకునే రోజులు పోయాయి.. చదువుకొనే రోజులు ఎప్పుడో వచ్చాయి. సౌకర్యాలు.. ర్యాంకులు, అనుభవం కలిగిన అధ్యాపకులను సాకుగా చూపి.. ఇష్టానుసారంగా కాలేజీలు ఓపెన్ చేస్తున్నాయి కార్పొరేట్ సంస్థలు. ఇందులో అడ్మిషన్ల పేరుతో లక్షల రూపాయలు ఫీజులు తీసుకుంటున్నాయి. తల్లిదండ్రులు కూడా కార్పొరేట్ కాలుజీలో చేర్పిస్తే తమ పిల్లల భవిష్యత్ బాగుంటుందని భావిస్తున్నారు. ఇదే ఆరాటాన్ని కార్పొరేట్ విద్యా సంస్థలు తమకు పెట్టుబడిగా మార్చుకుంటూ విద్యా వాప్యారాన్ని విస్తరిస్తున్నాయి. అందినకాడికి దోచుకుంటున్నాయి. మరోవైపు ఫీజులు తీసుకున్నాం కాబట్టి విద్యార్థుల సామర్థ్యానికి మించి చదువులపై ఒత్తిడి చేస్తున్నారు. తిట్టడం, కొట్టడం, అవమానించడం లాంటి ఘటనలు నిత్య కృత్యమయ్యాయి. ఇటు తల్లిదండ్రులకు ఏమీ చెప్పుకోలేక.. అటు చదవలేక విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నారు.పది రోజుల వ్యవధిలో ముగ్గురు విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఇక కట్టడి చేయాల్సిన పాలకులు, అధికారులు చోద్యం చూస్తున్నారుబీబీనగర్ మండలం పెద్దపలుగు తండాకు చెందిన భానోత్ తనూష్‌నాయక్(18) తల్లిదండ్రులు నగరానికి వలస వచ్చారు. కుషాయిగూడలో నివాసం ఉంటున్నారు. అన్నోజిగూడలోని నారాయణ జూనియర్ కలేజీలో తనుష్‌ను ఇంటర్ (ఎంపీసీ) ఫస్ట్ ఇయర్ లో చేర్పించారు. సోమవారం హాస్టల్ బాత్‌రూంలోకి వెళ్లి ఎంతసేపటికీ బయటకు రాలేదు. దీంతో విద్యార్థులు తలుపులు పగుల గొట్టి లోనికి వెళ్లి చూడగా ఉరికి వేలాడుతూ కనిపించాడు. సిబ్బంది వెంటనే తనుష్‌ను ఆస్పత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. తనుష్ ఫిట్స్‌తో చనిపోయాడని యాజమాన్యం బుకాయిస్తోంది. ఒత్తిడి కారణంగానే ఆత్మహత్య చేసుకున్నాడని తల్లి దండ్రులు ఆరోపిస్తున్నారు. నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం చిన్న తండాకు చెందిన ప్రజ్ఞారెడ్డి ప్రగతినగర్‌లోని ఎన్ఎస్ఆర్ ఇంపల్స్ ఐఐటీ గర్ల్స్ క్యాంపస్‌లో ఎంపీసీ సెకండియర్ చదువుతోంది. కళాశాల హాస్టల్‌లో ఉంటోంది. సోమవారం ఉదయం 9:30 గంటలకు తాను ఉంటున్న హాస్టల్‌లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుంది.యాజమాన్యం విషయం దాచి మతదేహాన్ని హుటాహుటిన గాంధీ ఆస్పత్రికి తరలిం చింది. ప్రజ్ఞారెడ్డి మతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇతర కారణాలేమైనా ఉన్నాయా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.సూర్యపేట జిల్లా కోదాడ లోని స్నేహ నర్సింగ్ కళాశాలలో అసోం రాష్ట్రానికి చెందిన నర్గీస్ పర్వీన్ బీఎస్సీ సెకండియర్ చదువుతోంది. కాలేజీ ఫీజు చెల్లింపు ఆలస్య మైంది. దీంతో యాజమాన్యం విద్యార్థినిపై ఫీజు కోసం ఒత్తిడి చేసింది. దీంతో గకాలేజీ హాస్టల్‌లోని తన గదిలో శానిటైజర్ తాగింది. గమనించిన సహచర విద్యార్థులు సూర్యపేట ఆస్పత్రికి తరలించగా కోలుకుంటోంది.

# చెట్లు కూలిపోవడానికి... భూ కంపానికి లింక్...

వరంగల్: తెలంగాణలోని ములుగు జిల్లా మేడారం కేంద్రంగా బుధవారం ఉదయం భూకంపం సంభవించింది. 7:27 గంటల సమయంలో రిక్టర్ స్కేలుపై 5.3 తీవ్రతతో భూకంపం రాగా, భూమి లోపల దాదాపు 40 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ ప్రకటించింది. హైదరాబాద్ నగరానికి 219 కిలోమీటర్ల దూరంలో ఈ భూకంప కేంద్రం ఉంది. భూకంప ప్రభావంతో ములుగు, కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, హన్మకొండ, వరంగల్, విజయవాడ, నందిగామ సహా చాలా ప్రాంతాల్లో భూమి కంపించింది. కొన్నిచోట్ల ప్రకంపనలు ఎక్కువగా ఉండగా, కొన్నిచోట్ల స్వల్పంగా గుర్తించినట్లు అక్కడి ప్రజలు బీబీసీ తెలుగు సోషల్ మీడియా పేజీల్లో కామెంట్లు చేశారు. హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లోనూ స్వల్పంగా భూ ప్రకంపనలు వచ్చాయి. ములుగు జిల్లా తాడ్వాయి అటవీ ప్రాంతంలో ఆగస్టు 31న భారీ వర్షం వచ్చి వేలాది చెట్లు నేలకూలాయి. అప్పుడు జరిగిన విధ్వంసానికి, ఇప్పుడు వచ్చిన భూకంపానికి ఏదైనా సంబంధం ఉందా? ఏపీ, తెలంగాణలో ఈ స్థాయిలో భూకంపం రావడానికి కారణం ఏమిటి? గతంలో ఈ స్థాయిలో భూకంపం ఎప్పుడు వచ్చింది? దీనిపై శాస్త్రవేత్తలు ఏమంటున్నారు? ములుగు జిల్లా తాడ్వాయి అటవీ ప్రాంతంలో ఆగస్టు 31న ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఆ సమయంలో 80 వేలకు పైగా చెట్లు నేలకూలినట్లుగా అటవీ శాఖ అధికారులు అంచనా వేశారు. తాజా భూకంప కేంద్రం ములుగుకు సమీపంలోని మేడారంలో ఉన్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ గుర్తించింది. అప్పుడు జరిగిన విధ్వంసానికి, ఇప్పుడు వచ్చిన భూకంపానికి సంబంధం ఉందని చెప్పడం సరికాదని నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ రిటైర్డ్ చీఫ్ సైంటిస్ట్ దవులూరి శ్రీనగేశ్ చెప్పారు. తుపాను లేదా భారీ వర్షాలు వాతావరణంపై ఆధారపడి ఉంటాయి. భూ ప్రకంపనలు అనేవి భూమిలోపల కొన్ని వందల కిలోమీటర్ల నుంచి వచ్చే కన్విక్షన్ కరెంట్స్ కారణంగా ఏర్పడతాయి. ఈ రెండూ పూర్తిగా విరుద్ధమైనవి. ఒక శాస్త్రీయ నిర్ధరణ లేకుండా అప్పట్లో వేల చెట్లు కూలడానికి.. ఇప్పుడు వచ్చిన భూకంపానికి సంబంధం ఉందని చెప్పలేం. ఈ రెండు ఘటనల మధ్య మూడు నెలల వ్యత్యాసం ఉంది. ఇప్పుడు భూకంప కేంద్రం 40 కిలోమీటర్ల లోతులో ఉంది. అప్పట్లో వర్ష ప్రభావం అనేది భూమికి 5 కిలోమీటర్లపై ఎత్తులో వచ్చింది. రెండింటినీ పోల్చుకుంటూ అప్పటి విధ్వంసం వల్లే ఇది వచ్చిందని చెప్పడానికి లేదు" అని చెప్పారాయన. హైదరాబాద్ ట్రిపుల్ ఐటీలోని ఎర్త్‌క్వేక్ ఇంజినీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రొఫెసర్ ప్రదీప్ కుమార్ రామంచర్ల కూడా ఇలాంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "అప్పుడు చెట్లు కూలిపోవడం, ఇప్పుడు భూకంపం రావడం అనేది పూర్తిగా యాదృచ్ఛికం. ఈ రెండింటినీ పోల్చలేం" అని ప్రొఫెసర్ ప్రదీప్ చెప్పారు. దాదాపు 55 ఏళ్ల కిందట భద్రాచలంలో వచ్చిన భూకంపం కూడా ప్రస్తుత భూకంపం స్థాయిలోనే వచ్చిందని శ్రీనగేశ్ చెప్పారు. "అప్పట్లో భద్రాచలం కేంద్రంగా వచ్చిన భూకంపం రిక్టర్ స్కేలుపై 5.7గా నమోదైంది. మళ్లీ ఆ స్థాయిలో ఇన్ని సంవత్సరాల తర్వాత భూమి కంపించింది. అందుకే ప్రకంపనలు ఎక్కువగా వచ్చాయి. భద్రాచలంలోని అప్పటి భూకంప కేంద్రానికి వాయువ్య దిశలో 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న మేడారంలో ఇప్పుడు భూకంపం వచ్చింది" అని శ్రీనగేశ్ వివరించారు. అప్పట్లో భద్రాచలంలో వచ్చిన భూకంపం కేంద్రం భూమికి దాదాపు పది కిలోమీటర్లు భూమి లోతులో ఉందని సైన్స్ డైరెక్ట్ జర్నల్‌లో ప్రచురితమైన వ్యాసం ద్వారా తెలుస్తోంది. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో వరంగల్, ములుగు, ఖమ్మం, భద్రాచలం, విజయవాడ ప్రాంతాల్లో వరదలు సంభవించాయి. వరదల ప్రభావంతో భూకంపాలు వస్తాయని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని శ్రీనగేష్ ఖండించారు. గోదావరి రిఫ్ట్ అనేది ప్రాణహిత–గోదావరి పరివాహక ప్రాంతమని, ఈ ప్రాంతంలో భూమి పొరల్లో తరచూ సర్దుబాట్లు జరుగుతుంటాయని, అందువల్ల భూకంపాలు సంభవిస్తుంటాయని చెప్పారు శ్రీనగేశ్. "భూమిలో ప్రధానంగా 16 రకాల పలకలు ఉంటాయి. ఇవి ప్రతిరోజూ వివిధ దిశల్లో పయనిస్తుంటాయి. ప్రస్తుతం భారత దేశం ఉన్న ఫలకం ఉత్తర దిశలో ఏటా 5 సెం.మీ. పయనించి ఆసియా పలకతో ఢీకొంటుంది. ఈ ఢీకొనే క్రమంలో ఏర్పడే ఒత్తిడి పలక లోపలికి విస్తరించి, ఎక్కడైతే భూమి లోపల పొరలు/పగుళ్లు లేదా ఫాల్ట్స్ ఉంటాయో అక్కడికి చేరుతుంది. అలా వందల సంవత్సరాలపాటు ఒత్తిడి పెరిగిన తర్వాత, ఆ ఒత్తిడి భూమి లోపల ఉన్న రాళ్ల శక్తిని అధిగమించినప్పుడు పొరల్లో కదలికలు వచ్చి భూకంపం సంభవిస్తుంది" అని చెప్పారు శీనగేశ్. భూకంప తరంగాలు ఉత్పన్నమై వివిధ దిశల్లో పయనించేటప్పుడు వాటి ప్రభావం తెలుస్తుందని చెప్పారాయన. ఎక్కడో ములుగు జిల్లాలోని మేడారంలో భూకంపం వస్తే ఆ ప్రకంపనలు మేడారం నుంచి సుమారు 280 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ వరకు విస్తరించాయి. మరోవైపు మేడారం నుంచి సుమారు 230 కిలోమీటర్ల దూరంలోని రాజమండ్రిలోనూ ప్రకంపనలు వచ్చినట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది. అంత దూరం వరకు ప్రకంపనలు ఎందుకు వచ్చాయని పరిశీలిస్తే.. 'భూమిలో 40 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉండటంతో ఆ ప్రభావం (కోన్ ఆఫ్ ఇన్‌ఫ్లూయెన్స్) చాలా దూరం వరకు ఉంటుంది.

నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ ప్రకారం, భూకంప ముప్పు తీవ్రత అంచనాల ఆధారంగా భారత్‌ను మొదట్లో అయిదు జోన్లుగా విభజించారు. 1993లో వచ్చిన లాతూర్ భూకంపం తర్వాత జోన్–1ను జాబితా నుంచి శాస్త్రవేత్తలు తొలగించారు.

# ఉద్యోగుల భర్తీలో ముందడుగు

హైదరాబాద్: తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏడాది పూర్తి కావొచ్చింది. అయితే ఈ సంవత్సర కాలంలో ఉద్యోగాల భర్తీకి పలు చర్యలు తీసుకుంది. టీజీపీఎస్సీని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసింది. కొత్తగా టీచర్లను రిక్రూట్ చేయగా.. మరోవైపు గ్రూప్ 1, 3 పరీక్షలను కూడా నిర్వహించింది. తెలంగాణలో రేవంత్ సర్కార్ కు ఏడాది పూర్తి కావొచ్చింది. డిసెంబర్ 9వ తేదీతో సంవత్సరం పూర్తి కానుంది. కీలకమైన హామీలతో ప్రజల్లోకి వెళ్లిన కాంగ్రెస్? అధికారంలోకి వచ్చింది. ఆ వెంటనే ఆరు గ్యారెంటీల హామీల అమలుకు చర్యలు చేపట్టింది. ఇదే సమయంలో ఉద్యోగాల భర్తీని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేపర్ లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగానూ సంచలనం సృష్టించింది. కీలకమైన గ్రూప్స్ పరీక్ష పత్రాలు లీక్ కావటంతో చాలా ఎగ్జామ్స్ రద్దయ్యాయి. నిర్వహించిన పరీక్షలను కూడా రద్దు చేశారు. దీంతో రాష్ట్రంలోని నిరుద్యోగులు పెద్ద ఎత్తున ఆందోళనలు కూడా చేపట్టారు. అయితే యువతను తమవైపు తిప్పుకునేలా కాంగ్రెస్ పార్టీ కీలకమైన హామీలను ఇచ్చింది. నిరుద్యోగ డిక్లరేషన్ సభలను నిర్వహించి.. ఉద్యోగాల భర్తీపై కీలకమైన ప్రకటన చేస్తూ వచ్చింది. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 64 సీట్లు సాధించి? తెలంగాణలో తొలిసారిగా అధికారంలోకి వచ్చింది. సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. ఆరు గ్యారెంటీల్లో కొన్నింటిని పట్టాలెక్కించారు. అయితే ఉద్యోగాల భర్తీని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సర్కార్? టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసే దిశగా చర్యలు చేపట్టింది. గత ప్రభుత్వంలో నియమితులైన సభ్యులు రాజీనామా చేయటంతో కొత్త వారిని ఎంపిక చేసింది. మాజీ డీజీపీ మహేందర్ రెడ్డిని ఛైర్మన్ గా నియమించింది. ఉద్యోగ నియామకాల ప్రక్రియను వేగవంతం చేసేలా చర్యలు తీసుకుందితెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. గ్రూప్ 1 పోస్టుల భర్తీపై ఫోకస్ పెట్టింది. అప్పటికే రెండు సార్లు రద్దైన సంగతి తెలిసిందే. గత ప్రభుత్వంలో 503 పోస్టులకు నోటిఫికేషన్ రాగా? కాంగ్రెస్ ప్రభుత్వం మరో 60 పోస్టులను కలిపింది. దీంతో పోస్టుల సంఖ్య పెరిగింది. కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి కూడా అవకాశం కల్పించింది. ఇందుకు సంబంధించిన ప్రిలిమ్స్ పరీక్షలను పూర్తి ఫలితాలను కూడా ఇచ్చింది. ఇటీవలనే మెయిన్స్ పరీక్షలు కూడా పూర్తయ్యాయి. ప్రస్తుతం మూల్యాంకనం జరుగుతోంది. ఫిబ్రవరి నాటికి ఈ పరీక్షల తుది ఫలితాలను ఇవ్వాలని సర్కార్ యోచిస్తోంది. మరోవైపు కీలకమైన గ్రూప్ 3 పరీక్షలను కూడా ప్రభుత్వం నిర్వహించింది. ఇదే నెలలో గ్రూప్ 2 పరీక్షలను నిర్వహించనుంది. పరీక్ష తేదీలు కూడా ఖరారయ్యాయి. ఈ పరీక్షల ఫలితాలను కూడా వచ్చే ఏడాది ప్రకటించనుందిమరోవైపు తెలంగాణలోని రేవంత్ సర్కార్? ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీను నోటిఫికేషన్ జారీ చేసింది. నిర్ణయించిన షెడ్యూల్ లోపే మొత్తం ప్రక్రియను పూర్తి చేసింది. 11,062 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వగా? రాష్ట్ర వ్యాప్తంగా 2.45 లక్షల మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు. కేవలం 56 రోజుల్లోనే డిఎస్సీ ఫలితాలు వెలువరించినట్లు తెలంగాణ పాఠశాల విద్యాశాఖ తెలిపింది. ఎంపికైన వారికి హైదరాబాద్ వేదికగా నియామక పత్రాలను అందజేశారు. ఇక తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్? వైద్యారోగ్యశాఖలో భారీగా రిక్రూట్ మెంట్ నోటిఫికేషన్లు ఇచ్చింది. 732 ఫార్మాసిస్ట్ గ్రేడ్ 2 ఉద్యోగాల భర్తీకి పరీక్షలను కూడా పూర్తి చేసింది. ఫలితాలు రావాల్సి ఉంది. 2,322 నర్సింగ్ ఆఫీసర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వగా.. గత నెలలోనే పరీక్షలు పూర్తయ్యాయి. ఈ ఫలితాలు కూడా రావాల్సి ఉంది. 1284 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీకి కూడా నోటిఫికేషన్ ఇవ్వగా.. పరీక్షలను పూర్తి చేసింది. ఈ ఉద్యోగాలకు సంబంధించిన ఫలితాలు కూడా రావాల్సి ఉంది. దాదాపు ఈ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి అవుతుండగా.. త్వరలోనే నియామక పత్రాలను అందజేసేందుకు సర్కార్ సిద్ధమవుతోంది. ఇక గ్రూప్ 4 కు సంబంధించిన ఉద్యోగ నియామక ప్రక్రియను కాంగ్రెస్ సర్కార్ పూర్తి చేసింది. ఇటీవలనే ఎంపికైన వారికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేసింది. గత ప్రభుత్వంలో పరీక్షలు నిర్వహించిన వాటి ఫలితాలను ప్రకటించి? వారికి కూడా నియామక పత్రాలు ఇచ్చింది. ఇందులో ఎక్కువగా గురుకులాలతో పాటు కానిస్టేబుల్ ఉద్యోగాలు ఉన్నాయి. ఏడాది కాలం పూర్తి అవుతున్న వేళ కాంగ్రెస్ సర్కార్ ప్రజా పాలన విజయోత్సవాలు చేపట్టింది. ఈ సందర్భంగా పలు వేదికలపై మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి? ప్రభుత్వంలోకి వచ్చిన ఏడాది సమయంలోనే 55,143 ఉద్యోగాలను భర్తీ చేశామని చెబుతున్నారు. పాత నోటిఫికేషన్లలోని ఇబ్బందుల పరిష్కరించటంతో పాటు కోర్టుల్లో కేసులు పరిష్కరించి ఉద్యోగాలను భర్తీ చేశామని ప్రస్తావించారు. మరోవైపు అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్? నిరుద్యోగులను మోసం చేసిందని బీఆర్ఎస్ తో పాటు ప్రతిపక్ష పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. తమ ప్రభుత్వంలో చాలా ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి రాత పరీక్షలు పూర్తి చేశామని.. కేవలం ఫలితాలు ప్రకటించిన కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకోవటం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ దుయ్యబడుతోంది.

# పోలీసులకు చిక్కిన రాయపర్తి ఎస్.బి.ఐ బ్యాంక్ దోపిడి దొంగల ముఠా

వరంగల్: గత నెల 18వ తేది అర్ధరాత్రి రాయపర్తి మండల కేంద్రంలోని ఎస్.బి.ఐ బ్యాంక్‌లో దోపిడికీ పాల్పడిన ఉత్తరప్రదేశ్, మహరాష్ట్రకు చెందిన ఏడుగురు సభ్యుల ముఠాలోని ముగ్గురు దొంగలను వరంగల్ పోలీసులు అరెస్టు చేయగా, ప్రధాన నిందితుడితో సహా మరో నలుగురు నిందితులు ప్రస్తుతం పరారీలో వున్నారు. పోలీసులకు పట్టుబడిన నిందితుల నుండి పోలీసులు సుమారు ఒక కోటి ఎనభై లక్షల నాలుగు వేల రూపాయల విలువ గల రెండు 2కిలోల 520 గ్రాముల బంగారు ఆభరణాలు, ఒక కారు, పదివేల రూపాయల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, వివరాలను వెల్లడిస్తూ ప్రస్తుతం పోలీసులు అరెస్టు చేసిన ముగ్గురు నిందితులతో పాటు, పరారీలో మరో నలుగురు నిందితులు ఏడుగురు సభ్యులు ముఠా ఏర్పాడ్డారు. పరారీలో వున్న ప్రధాన నిందితుడు మహమ్మద్ నవాబ్ హసన్ కొద్ది రోజుల కిందిత ఉత్తరప్రదేశ్ నుండి వచ్చి రాష్ట్రంలో మారుమూల ప్రాంతాల్లో వుండే బ్యాంక్‌లు, బ్యాంక్ భద్రత ఏర్పాట్లపై రెక్కీ నిర్వహించాడు. అనంతరం నిందితుడు ఉత్తర ప్రదేశ్, మహరాష్ట్రలకు చెందిన మిగితా నిందితులు కలిసి హైదరాబాద్‌కు చేరుకున్నారు. వ్యాపారం ముసుగులో ఒక ఇంటిని అద్దెకు తీసుకున్నారు. ఈ ముఠా ముందుగా గుగూల్ ద్వారా మారూమూల ప్రాంతాల్లోని బ్యాంకుల సమాచారాన్ని సేకరించడం జరిగింది. సేకరించిన సమచారంలో నిందితులు వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో ఎస్.బి.ఐ బ్యాంక్ చోరీ అనువైనదిగా గుర్తించి ఈ బ్యాంక్‌లో చోరీ చేసేందుకు ఈ ముఠా సిద్దపడ్డారు. ఈ చోరీలో భాగంగా నవంబర్ 18తేది అర్ధరాత్రి తెలవారితే 19 తారీకున నిందితులు హైదరాబాద్ నుండి నిందితుల్లో ఒకడైన హిమాష్టు డ్రైవింగ్ చేస్తున్న ఒక కారులో రాయపర్తి గ్రామ శివారు ప్రాంతాన్ని చేరుకున్నారు. అనంతరం కారును తిరిగి తెల్లవారు జామున నాలుగు గంటలకు రమ్మని కారుని వెనక్కి తిప్పి పంపారు. అనంతరం మిగితా ఆరుగురు నిందితులో పంట పొలాల ద్వారా నిందితులు రాయపర్తి కేంద్రంలోని ఎస్.బి.ఐ బ్యాంక్ దక్షిణ భాగానికి రాత్రి 11 గంటలకు చేరుకొని అక్కడ వున్న కిటీకిని నిందితులు తొలగించి బ్యాంక్ లోనికి చొరబడిన ఈ ముఠా సభ్యులు ముందుగా బ్యాంక్ సెక్యూరిటీ అలారంతో పాటు, సిసి కెమెరాల వైర్లను నిందితులు కట్ చేసి ఇద్దరు నిందితులను తొలగించిన కిటీకి వద్ద కాపలగా వుంచి ప్రధాన నిందితుడితో సహ మరో నలుగురు నిందితులు బ్యాంక్ స్ట్రాంగ్ రూం తాళాలు పగులగొట్టి, స్ట్రాంగ్ రూంలో వున్న మూడు లాకర్లను ఈ ముఠా తమ వెంట తెచ్చుకున్న గ్యాస్ కట్టర్లను వినియోగించి లాకర్లను కట్ చేసి అందులోవున్న సూమారు 13కోట్ల 61లక్షల రూపాయల విలువ గల బంగారు ఆభరణాలను వారి వెంట తెచ్చుకున్న సంచుల్లో వేసుకోని వారి వెంట తెచ్చుకున్న గ్యాస్ సిలిండర్ ఇతర స్వామగ్రిని బ్యాంక్‌లో వదిలి వేయడంతో పాటు అక్కడి నుండి వెళ్ళే ముందుగా సిసి కెమెరాల సంబంధించిన డివిఆర్‌ను ఈ ముఠా ఎత్తికెళ్లారు. చోరీ అనంతరం నిందితులు వచ్చిన కారులో తిరిగి హైదరా బాద్ కిరాయి తీసుకున్న ఇంటికి చేరుకొని నిందితులు చోరీ సొత్తును ఏడు సమాన వాటాలు పంచుకున్నారు. నవంబర్ 19వ తేదిన నిందితులు మూడు బృందాలు వీడిపోయిన మహరాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌కు తిరిగివెళ్ళిపోయారు. ఈ భారీ చోరీపై అప్రమత్తమైన వరంగల్ కమి షనరేట్ పోలీసులు వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాలమేరకు వెస్ట్‌జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ నేతృత్వంలకో వర్ధన్నపేట ఏసిపి నర్సయ్య, సిసిఎస్ ఏసిపి భోజరాజు, నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్‌ల ఆధ్వర్యంలో పదిపైగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకొని నిందితుల పట్టుకోవడ కోసం ఈ ప్రత్యేక పోలీస్ బృందాలు దేశంలో వివిధ ప్రాంతాల్లో నిఘా పెట్టి నిందితుల కదలికలపై ఎప్పటికప్పుడు సమచా రాన్ని సేకరించి ముగ్గురు నిందితులను గుర్తించి వారిని అరెస్టు వారి నుండి చోరీ సొత్తున స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ భారీ చోరీని అతి స్వల్పకాలంలో చేధించడంతో పాటు చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం ప్రతిభ కనబరిచిన వెస్ట్‌జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్, ఏసిపిలు నర్సయ్య, భోజరాజు, కిరణ్‌కుమార్, ఆత్మకూర్, రఘునాథ్‌పల్లి, సిసిఎస్, వర్ధన్నపేట, పాలకుర్తి, నర్మెట్ట, టాస్క్‌ఫోర్స్, పోలీస్ కంట్రోల్ రూంకు చెందిన ఇన్స్‌పెక్టర్లు సంతోష్, శ్రీనివాసరెడ్డి, బాలాజీ వరప్రసాద్, శివకుమార్, రఘుపతి రెడ్డి, శ్రీనివాస్‌రావు, మహేందర్ రెడ్డి, అబ్బయ్య, పవన్‌కుమార్, విశ్వేశ్వర్, ఏఏఓ సల్మాన్‌పాషాతో పాటు ఎస్.ఐలు, ఇతర దర్యాప్తు పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# తెలంగాణలో 36 వేలమందికే ఫ్రీ కరెంట్

హైదరాబాద్: తెలంగాణలో గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది. దీంతో హామీ మేరకు రాష్ట్రంలో తెల్ల రేషన్‌కార్డు ఉన్నవారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తోంది. తెలంగాణలో 2023 నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చింది. ఆరు గ్యారంటీ హామీలతో ప్రజలను ఆకట్టుకుంది. దీంతో పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై ఆగ్రహంగా ఉన్న ఓటర్లు.. కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. దీంతో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి మహిళలు ఉచిత ఆర్టీసీ బస్సు, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తోంది. రూ. 2 లక్షల వరకు రైతుల పంట రుణాలు మాఫీ చేశారు. అయితే అనేక హామీలు ఇంకా నెరవేర్చాల్సి ఉంది. ఇదిలా ఉంటే.. ఉచిత విద్యుత్‌పై తాజాగా ప్రభుత్వం కీలక అప్‌డేట్ ఇచ్చింది. రేషన్ కార్డు ఉన్నవారికి 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ అందిస్తోంది. తాజా అప్‌డేట్ ప్రకారం.. 200 యూనిట్లకు విద్యుత్ వినియోగం మించితే.. ఆ తర్వాత నెల నుంచి సబ్సిడీ వర్తించదు. తెలంగాణలో 2023 డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. మార్చి నెల నుంచి ఉచిత విద్యుత్ పథకం అమలులోకి వచ్చింది. గృహజ్యోతి ద్వారా తెల్ల రేషన్‌కార్డు ఉన్నవారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తోంది. ఒక్క జీహెచ్ఎంసీ పరిధిలోనే 10.52 లక్షల మంది లబ్ధి పొందుతున్నారు. 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించిన వారికి జీరో బిల్లు జారీ చేస్తున్నారు. అయితే జీహెచ్ఎంసీలో నవంబర్ నాటికి లబ్ధిదారుల సంఖ్య 20.71 లక్షలకు పెరిగింది. డిసెంబర్‌లో జారీ చేసిన జీఓ విద్యుత్ బిల్లులు కోటి దాటుతాయని అధికారులు పేర్కొంటున్నారు. అయితే జీహెచ్ఎంసీ పరిధిలో మరో 2 లక్షల మంది అర్హత ఉన్నా.. వినియోగం అధికంగా ఉన్న కారణంగా లబ్ధి పొందలేకపోతున్నారు. బంజారాహిల్స్ సర్కిల్ పరిధిలో లబ్ధిదారులు తక్కువగా ఉన్నారు. కేవలం 36,657 మంది మాత్రమే లబ్ధి పొందుతున్నారు. అయితే వినియోగం ఎక్కువగా ఉన్న కారణంగానే వీరు లబ్ధిపొందడం లేదు. ఈ నేపథ్యంలో అర్హత ఉన్నవారు విద్యుత్ వినియోం తగ్గించుకుంటే ఉచిత విద్యుత్ పొందే అవకాశం ఉంటుందని అధికారులు సూచిస్తున్నారు

# ట్రస్టులకు ఎల్ఐసీ ఫౌండేషన్ సాయం



హైదరాబాద్: మహవీర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్‌కు చెందిన భగ్వాన్ మహవీర్ మెమోరియల్ ట్రస్ట్‌కు ఎల్ఐసీ గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ పలు మెడికల్ పరికరాలను అందించంది. నగరంలోని ఆ హాస్పిటల్ పరిసరాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి ఎల్ఐసీ జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ హాజరై ఆ ట్రస్ట్ చైర్మెన్ మహేంద్ర కుమార్ రంకాకు అందజేశారు. అదే విధంగా బంజారాహిల్స్‌లో హరే క్రిష్ణా మూవ్‌మెంట్‌కు వంట పదార్థాలను రవాణ చేయడానికి వీలుగా ఆ సంస్థకు ఓ వాహనాన్ని పునీత్ కుమారు అందించారు. దీన్ని హెచ్‌కేఎం హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ మహావిష్ణు దాసకు స్వాధీనం చేశారు. 2009 నుంచి ఈ సంస్థ బలహీనవర్గాలకు భోజనం సమకూర్చుతోంది.

# తెలంగాణలోని మహబూబ్ నగర్ జిల్లాలో భూప్రకంపనలు




- కౌకుంట్ల మండలం దాసరపల్లె కేంద్రంగా ప్రకంపనలు
- రిక్టర్ స్కేల్‌పై తీవ్రతను 3గా గుర్తించిన అధికారులు
- ఇటీవలే ములుగు జిల్లా కేంద్రంగా ప్రకంపనలు

తెలంగాణలోని మహబూబ్ నగర్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో శనివారం భూప్రకంపనలు వచ్చాయి. రిక్టర్ స్కేల్‌పై వీటి తీవ్రత 3గా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. కౌకుంట్ల మండలం దాసరపల్లె కేంద్రంగా మధ్యాహ్నం 12.15 గంటలకు ప్రకంపనలు వచ్చాయి. భూమి కంపించడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. ఇటీవల ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో భూమి కంపించిన విషయం తెలిసిందే. జనాలు ఇళ్ల నుంచి బయటకు పరుగు తీశారు. అప్పుడు ములుగు జిల్లా మేడారంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 5.03గా నమోదైంది. భూకంప కేంద్రం నుంచి 225 కిలోమీటర్ల పరిధిలో ప్రకంపనల ప్రభావం కనిపించింది.

# 'సంక్రాంతికి స్పెషల్ ట్రైన్స్ రెడీ

హైదరాబాద్: ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే మరో అప్డేట్ ఇచ్చింది. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటంతో సికింద్రాబాద్ నుంచి ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. ఇక్కడ్నుంచి విశాఖ, బ్రహ్మపురకు సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి. క్రిస్మస్ పండగ వచ్చేస్తోంది.. అంతే కాకుండా వచ్చే నెలలో సంక్రాంతి పండగ రాబోతుంది. ఇంకే ముంది చాలా మంది సొంత ఊర్లలోకి వెళ్లేందుకు సిద్ధమవు తుంటారు. అయితే ఇప్పుడిప్పుడే ప్రయాణికుల రద్దీ క్రమంగా పెరుగుతుం డటంతో దక్షిణ మధ్య రైల్వే చర్యలు చేపట్టింది. రద్దీని తగ్గించటంతో పాటు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేలా ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకువస్తోంది. ఇందులో భాగంగా సికింద్రాబాద్ నుంచి దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. విశాఖపట్నం, బ్రహ్మపురకు ఈ సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి. డిసెంబర్ 6వ తేదీ నుంచి డిసెంబర్ 30వ తేదీ వరకు ఈ ట్రైన్స్ రాకపోకలు సాగించనున్నాయి. సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం( ట్రైన్ 07097) డిసెంబర్ 8, 15, 22, 29 తేదీల్లో ట్రైన్ బయల్దేరుతుంది. సాయంత్రం 4.35 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 6.30 గంటలకు విశాఖపట్నంకు చేరుకుంటుంది. అంతేకాకుండా విశాఖ నుంచి సికింద్రాబాద్(ట్రైన్ నెం. 07098) కు డిసెంబర్ 9, 16, 23, 30 తేదీలలో రాత్రి 7.50 గంటలకు మరో ట్రైన్ బయల్దేరుతుంది. ఇది మరుసటి రోజు ఉదయం 11.15 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. సికింద్రాబాద్ – విశాఖపట్నం మధ్య నడిచే ఈ స్పెషల్ ట్రైన్స్ నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, ఎలమంచిలి, అనకాపల్లి, దువ్వాడ స్టేషన్లలో ఆగుతాయి. వీటిల్లో 2 ఏసీ, 3 ఏసీ, స్లీపర్ క్లాస్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. మరోవైపు సికింద్రాబాద్ నుంచి ఒడిశాలోని బ్రహ్మపురకు ప్రత్యేక రైలు నడపనున్నారు. డిసెంబర్ 6, 13, 20, 27 తేదీల్లో శుక్రవారం రాత్రి 8.15 గంటలకు బయలు దేరుతుంది. మరునాడు మధ్యాహ్నం 2.45 గంటలకు బ్రహ్మపురకు రైలు చేరుకుంటుంది. ఇక బ్రహ్మపుర నుంచి సికింద్రాబాద్ కు మరో ట్రైన్ ఉంటుంది. ఇది డిసెంబర్ 7, 14, 21, 28 తేదీలలో శనివారం సాయంత్రం 4.45 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 11.35 గంటలకు సికింద్రాబాద్ చేరుతుంది. ఈ ప్రత్యేక రైళ్లు నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, ఎలమంచిలి, అనకాపల్లి, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి, శ్రీకాకుళం రోడ్, నౌపడ, పలాస, సొంపేట, ఇచ్ఛాపురంలో స్టేషన్లలో ఆగుతాయి. వీటిల్లో 2 ఏసీ, 3 ఏసీ, స్లీపర్ క్లాస్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయని దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది.

# చరిత్ర సృష్టించిన ఇంగ్లండ్

వెల్లింగ్టన్ : 147 ఏళ్ల టెస్టు క్రికెట్ లో ఇంగ్లండ్ చరిత్ర సృష్టించింది. ఈ టెస్టుల్లో 5 లక్షలు పరుగులు చేసిన తొలి జట్టుగా ఇంగ్లండ్ ప్రపంచ రికార్డు నెలకొల్పింది. ఓవరాల్‌గా ఇంగ్లండ్‌కిది 1,082వ టెస్టు మ్యాచ్. వెల్లింగ్టన్ వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో ఇంగ్లండ్ ఈ అరుదైన ఘనత సాధించింది. ఈ జాబితాలో ఇంగ్లండ్ తర్వాత ఆస్ట్రేలియా 4,28,868 పరుగులతో రెండో స్థానంలో ఉంది. టీమ్ఇండియా 2,78,751 పరుగులతో మూడో స్థానంలో కొనసాగుతోంది. క్రికెట్ పుట్టినిల్లుగా పేరొందిన ఇంగ్లండ్ జట్టు తమ తొలి టెస్టు మ్యాచ్ 1877లో ఆస్ట్రేలియాతో ఆడింది. ఇప్పటి వరకు ఇంగ్లండ్ బ్యాటర్లు 929 సెంచరీలు చేశారు. ఇక కివీస్‌తో రెండో టెస్టులో ఇంగ్లండ్ పట్టు బిగించింది. రెండోరోజు ఆట ముగిసేసరికి ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 378/5 స్కోరుతో ఉంది. దీంతో ఇంగ్లండ్ ప్రస్తుతం 533 పరుగుల భారీ ఆధిక్యంలో కొనసాగుతోంది. క్రీజులో జో రూట్ (73 బ్యాటింగ్), బెన్ స్టోక్స్ (35 బ్యాటింగ్) ఉన్నారు. కాగా



తొలి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ కేవలం 125 పరుగులకే ఆలౌట్ కాగా.. ఇంగ్లండ్ 280 పరుగులు చేసింది. ఇక ఇప్పటికే తొలి టెస్టులో కివీస్‌ను ఇంగ్లండ్ చిత్తు చేసింది.

# కష్టాల్లో న్యూజిలాండ్

వెల్లింగ్టన్: ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో ఆతిథ్య న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 86 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి కష్టాల్లో చిక్కుకుంది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 54.5 ఓవర్లలో 280 పరుగులకు ఆలౌటైంది. హ్యారీ బ్రూక్ అద్భుత సెంచరీతో ఇంగ్లండ్‌ను ఆదుకున్నాడు. చెలరేగి ఆడిన బ్రూక్ 115 బంతుల్లో 11 ఫోర్లు, ఐదు సిక్సర్లతో 123 పరుగులు సాధించాడు.

వికెట్ కీపర్ ఓలి పోప్ ఏడు ఫోర్లు, ఒక సిక్స్‌తో 66 పరుగులు చేశాడు. మిగతా వారు విఫలమయ్యారు. కివీస్ బౌలర్లలో నాథన్ స్మిత్ నాలుగు, విలియమ్ మూడు, హెన్రీ రెండు వికెట్లు పడగొట్టారు. తర్వాత తొలి ఇన్నింగ్స్ చేపట్టిన కివీస్‌ను ఇంగ్లండ్ బౌలర్లు కష్టాల్లోకి నెట్టారు. కెప్టెన్ లాథమ్ (17), డెవాన్ కాన్వే (11), రచిన్ రవీంద్ర (3), మిచెల్ (6) విఫలమయ్యారు. విలియమ్సన్ (37) ఒక్కడే కాస్త



రాణించాడు. ఇంగ్లండ్ బౌలర్లలో కార్స్ రెండు వికెట్లు తీశాడు.

# అడిలైడ్ టెస్టు: ఆసీస్ తొలి ఇన్నింగ్స్ లో 337 పరుగులకు ఆలౌట్

**రెండో టెస్టులో టీమిండియాకు కష్టాలు**

**ఆసీస్ కు కీలమైన తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం**

**157 పరుగుల లీడ్ లో ఆతిథ్య జట్టు**

**సెంచరీతో రాణించిన ట్రావిస్ హెడ్**

రెండో టెస్టులో టీమిండియాకు ఎదురుగాలి వీస్తోంది! అడిలైడ్ వేదికగా జరుగుతున్న ఈ డే/నైట్ టెస్టు మ్యాచ్ లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న టీమిండియా తొలి ఇన్నింగ్స్ లో 180 పరుగులకే కుప్పకూలగా...

ఆసీస్ తన తొలి ఇన్నింగ్స్ ను 337 పరుగుల వద్ద ముగించింది. దాంతో ఆతిథ్య జట్టుకు 157 పరుగుల కీలక తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. ఆసీస్ ఇన్నింగ్స్ లో ట్రావిస్ హెడ్ సెంచరీతో అదరగొట్టాడు. వైట్ బాల్ క్రికెట్ తరహాలో ఆడిన హెడ్ 141 బంతుల్లో 17 ఫోర్లు, 4 సిక్సర్లతో 140 పరుగులు చేశాడు. హెడ్ ను సిరాజ్




అవుట్ చేయడంతో టీమిండియా ఊపిరి పీల్చుకుంది. లబుషేన్ 64, ఓపెనర్ మెక్ స్వీనీ 39 పరుగులు చేశారు.

భారత బౌలర్లలో బుమ్రా 4, సిరాజ్ 4, నితీశ్ కుమార్ రెడ్డి 1, రవిచంద్రన్ అశ్విన్ 1 వికెట్ తీశారు.

# పింక్‌బాల్ టెస్టు.. జస్‌ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్ ఓకేనా?

ఆస్ట్రేలియాతో జరుగుతున్న పింక్‌బాల్ టెస్టులో భారత స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్‌పై అభిమానుల్లో సందేహాలు వచ్చాయి.

ఆసీస్ ఇన్నింగ్స్‌లో 81వ ఓవర్‌ను బుమ్రా వేశాడు. ఆ సమయంలో కండరాల నొప్పితో ఇబ్బంది పడ్డాడు. వెంటనే ఫిజియో వచ్చి చికిత్స అందించాడు. దీంతో అభిమానుల్లో కంగారు మొదలైంది. ఇప్పటికే రెండో టెస్టులో పరుగుల పరంగా వెనుకబడిన భారత్‌కు.. బుమ్రా లేకపోతే మాత్రం తీవ్ర ఇబ్బందులు తప్పవని అనిపించింది. ఫిజియో సహాయం తీసుకున్న అతడు.. ఆ ఓవర్‌ను పూర్తి చేశాడు. ఆ తర్వాత కూడా బుమ్రా బౌలింగ్‌ను కంటిన్యూ చేశాడు. రెండో సెషన్ ముగింపునకు ముందు ఓవర్ వేసిన అతడు పాట్ కమిన్స్‌ను క్లీన్ బౌల్డ్ చేసి నాలుగో వికెట్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఎప్పటిలానే బౌలింగ్ చేయడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

ఆసీస్ ఆధిక్యం 152 పరుగులు

పింక్ బాల్ టెస్టులో ఆసీస్ ఆధిక్యం కొనసాగుతోంది. రెండో రోజు రెండో సెషన్ ముగిసేనాటికి ఆస్ట్రేలియా 8 వికెట్ల నష్టానికి 332 పరుగులు చేసింది. ట్రావిస్ హెడ్ (140: 141 బంతుల్లో 17 ఫోర్లు, 4 సిక్స్‌లు) దూకుడుగా ఆడాడు. అతడితోపాటు మార్నస్ లబుషేన్ (64) హాఫ్ సెంచరీ సాధించాడు. దీంతో ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్



ఆధిక్యం 152 పరుగులకు చేరింది. క్రీజ్‌లో మిచెల్ స్టార్క్ (18లి), నాథన్ లైయన్ ఉన్నారు.

భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా 4, సిరాజ్ 2.. నితీశ్, అశ్విన్ చెరో వికెట్ పడగొట్టారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 180 పరుగులకు ఆలౌటైన సంగతి తెలిసిందే.

# కోపంతో బంతిని లబుషేన్ వైపు విసిరికొట్టిన మహ్మద్ సిరాజ్..

**బంతి సంధించే సమయంలో పక్కకు తప్పుకున్న మార్నస్ లబుషేన్**

**చిర్రెత్తుకొచ్చి బంతిని విసిరికొట్టిన భారత పేసర్**

**బ్యాట్ అడ్డు పెట్టిన మార్నస్ లబుషేన్**

టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్ భావోద్వేగాలను నియంత్రించుకోవడంలో కాస్త వీక్ అనే చెప్పాలి. మైదానంలో ఆగ్రహానికి గురికావడం, భావోద్వేగాలకు లోనైన పలు సందర్భాలే ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. అలాంటి ఘటనే మరొకటి జరిగింది. అడిలైడ్ వేదికగా భారత్–ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న రెండవ టెస్ట్ మ్యాచ్‌లో సిరాజ్ చిర్రెత్తుకొచ్చింది. తాను బౌలింగ్ చేస్తున్న సమయంలో.. పరిగెత్తుకొచ్చి ఒక బంతిని సంధించే చివరి క్షణంలో క్రీజులో ఉన్న ఆసీస్ బ్యాటర్ మార్నస్ లబుషేన్ అకస్మాత్తుగా పక్కకు జరగడమే ఇందుకు కారణమైంది. దీంతో కోపాన్ని అదుపు చేసుకోలేక సిరాజ్ బంతిని లబుషేన్ వైపు విసిరికొట్టాడు. షాక్‌కు గురైన లబుషేన్ బ్యాట్ అడ్డుపెట్టాడు.

నిజానికి లబుషేన్ క్రీజు నుంచి పక్కకు తప్పుకోవడానికి అనివార్యమైన కారణం ఒకటి ఉంది. బంతిపై బ్యాట్స్‌మెన్ల దృష్టి మరల్చకుండా ఎదురుగా ఏర్పాటు చేసే నల్లటి తెర వద్ద ఓ వ్యక్తి కదలాడాడు. దీంతో




లబుషేన్ ఏకాగ్రత దెబ్బతిని పక్కకు తప్పుకున్నాడు. టీవీ రీప్లేలో ఈ విషయం స్పష్టమైంది. అయితే అసలు విషయం తెలియక సిరాజ్ తన కోపాన్ని ప్రదర్శించాడు. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ 25వ ఓవర్‌లో ఈ పరిణామం చేసుకుంది. ఆ ఓవర్ చివరి బంతి సమయంలో జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా అడిలైడ్ టెస్ట్ మ్యాచ్ రెండవ రోజు ఆసక్తికరంగా సాగుతోంది. ఆట 70 ఓవర్లు ముగిసే సమయానికి ఆతిథ్య జట్టు 5 వికెట్లు 251 పరుగులు సాధించింది. ఇప్పటివరకు భారత్‌పై 71 పరుగుల ఆధిక్యాన్ని సాధించింది.

# బోర్డర్ – గావస్కర్ ట్రోఫీ.. థర్డ్ అంపైర్ 'డీఆర్‌ఎస్'పై మరో వివాదం!

భారత్ – ఆస్ట్రేలియా ల మధ్య జరుగుతున్న బోర్డర్ – గావస్కర్ ట్రోఫీలో డీఆర్ఎస్ నిర్ణయాలపై విమర్శలు వస్తూనే ఉన్నాయి. తొలి టెస్టులో కేఎల్ రాహుల్ ఔట్ విషయంలో.. ఇప్పుడు రెండో మ్యాచ్‌లో మిచెల్ మార్ష్ వికెట్ పైనా టీమ్‌ఇండియాకు ప్రతికూల నిర్ణయాలే వచ్చాయి. దీంతో సోషల్ మీడియాలో డీఆర్ఎస్ నిర్ణయాలు తీసుకొనే వ్యవస్థపై అనుమానాలను అభిమానులు వ్యక్తంచేస్తున్నారు. థర్డ్ అంపైర్ మరింత జాగ్రత్త వహించాలని.. భారత బ్యాటర్లు ఉంటే మాత్రం కచ్చితంగా ఔట్ ఇచ్చేవాళ్లని వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

అడిలైడ్ టెస్టులో మిచెల్ మార్ష్ (9) త్వరగానే ఔటయ్యాడు. కానీ, అశ్విన్ బౌలింగ్‌లో (%ూంప్త్రుఱఅ%) ఇంకాస్త ముందుగా పెవిలియన్‌కు చేరే అవకాశం మాత్రం డీఆర్ఎస్ కారణంగా చేజారింది. ఇన్నింగ్స్ 58వ ఓవర్‌ను అశ్విన్ వేశాడు. మూడో బంతిని ఆడేందుకు మార్ష్ ముందుకొచ్చాడు. ఎల్బీ కోసం భారత ఆటగాళ్లు అప్పీలు చేశారు. బంతి బ్యాట్‌ను తాకిందనే ఉద్దేశంతో ఫీల్డ్ అంపైర్ నాటౌట్ ఇచ్చాడు. వెంటనే భారత్ డీఆర్ఎస్ తీసుకుంది. కానీ, సమీక్షలో మాత్రం బంతిని బ్యాట్ తాకడంతోనే స్పైక్స్ వచ్చినట్లు థర్డ్ అంపైర్ భావించాడు. దీంతో డీఆర్ఎస్‌ను తిరస్కరిస్తూ నాటౌట్‌గానే ఫలితం ఇచ్చాడు. రివ్యూను చూసిన అభిమానులు మాత్రం బంతి తొలుత ప్యాడ్లను తాకినట్లు స్పష్టంగా కనిపిస్తోందని కామెంట్లు పెట్టారు. అప్పటికి మార్ష్ ఇంకా పరుగుల ఖాతా కూడా తెరవలేదు. ఆ తర్వాత అశ్విన్ బౌలింగ్‌లోనే మార్ష్ ఔటైనప్పటికీ.. ఇది కూడా ఫ్యాన్స్‌ను షాక్‌కు గురిచేసింది. కీపర్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ బాట పట్టిన మార్ష్ కనీసం డీఆర్ఎస్




కూడా తీసుకోలేదు. అయితే, రిప్లేలో మాత్రం బంతిని బ్యాట్ తాకకుండా వెళ్లిందని రావడం గమనార్హం. ఫీల్డ్, థర్డ్ అంపైర్లు మరింత జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలని ఈసందర్భంగా అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్లు చేశారు.

ట్రావిస్ హెడ్ దూకుడు.. టాప్ బ్యాటర్లు ఔటైనప్పటికీ ట్రావిస్ హెడ్ (140: 141 బంతుల్లో 17 ఫోర్లు, 4 సిక్స్‌లు) మాత్రం దూకుడుగా ఆడాడు. ఈక్రమంలో కెరీర్‌లోనే 8వ శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. డే/నైట్ మ్యాచ్‌లో అత్యధిక సెంచరీలు చేసిన రెండో బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. మార్నస్ లబుషేన్ (4) మాత్రమే హెడ్ (3) కంటే ముందున్నాడు. అయితే, పింక్‌బాల్ టెస్టుల్లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన బ్యాటర్‌గా హెడ్ నిలిచాడు. ఈ మ్యాచ్‌లో 111 బంతుల్లోనే శతకం బాదాడు. ఇప్పటివరకు తన పేరిటే ఉన్న 112 బంతుల్లో సెంచరీ రికార్డును అధిగమించాడు. ఇంగ్లండ్‌పై 2022లో హెడ్ ఈ ఘనతను సాధించాడు.

# ఇదెక్కడి షాట్ అయ్యా.. పంత్!

టీమిండియా స్టార్ వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ రిషభ్ పంత్ వినూత్న షాట్‌తో ఆకట్టుకున్నాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో అడిలైడ్ వేదికగా జరుగుతున్న పింక్ బాల్ టెస్ట్‌లో పంత్..


తన ట్రేడ్ మార్క్ షాట్‌తో అలరించాడు. భారత రెండో ఇన్నింగ్స్ సందర్భంగా స్కాట్ బోలాండ్ వేసిన 17వ ఓవర్‌లో రివర్స్ పుల్ షాట్‌తో బౌండరీ రాబట్టాడు.

ప్రస్తుతం ఈ షాట్‌కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ కాగా.. నెటిజన్లు అవాక్కవుతున్నారు. ఇదెక్కడి షాట్ అయ్యా పంత్.. అంటూ కామెంట్ చేస్తున్నారు. అసంబద్ధమైన షాట్స్ ఆడటంలో పంత్‌ను మించినోడు లేడని కామెంట్ చేస్తున్నారు. ఈ ఓవర్ మూడో బంతిని స్కాట్ బోలాండ్ వేయకముందే పంత్ తన స్టాన్స్‌ను మార్చుకోగా.. అతను బౌన్సర్ సంధించాడు. ఆ బౌన్సర్‌ను పంత్ అద్భుతంగా పుల్ షాట్ ఆడి బౌండరీ రాబట్టాడు.

టెస్ట్ బుక్‌లో లేని ఈ షాట్ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ ఇన్నింగ్స్‌లో పంత్ వచ్చి రావడంతోనే బౌండరీ బాదాడు. అటాకింగ్ గేమ్‌తో ఆసీస్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. కీలకమైన విరాట్ కోహ్లీ ఔటైన తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన పంత్.. ఎలాంటి బెరుకు లేకుండా తొలి బంతినే బౌండరీకి తరలించాడు. మరో ఎండ్‌లో గిల్ ఔటైనా.. క్రీజులోకి వచ్చిన రోహిత్ తడబడినా.. పంత్ మాత్రం స్వేచ్ఛగా బౌండరీలు బాదుతున్నాడు. తనకే సాధ్యమైన ర్యాంప్ షాట్స్‌తో కిందమీద పడుతూ.. వరుస బౌండరీలతో వేగంగా పరుగులు రాబడుతున్నాడు.

ఆసీస్ 337 ఆలౌట్..

ఈ మ్యాచ్‌పై ఆసీస్ పట్టు బిగించింది. అద్భుతమైన బౌలింగ్,




బ్యాటింగ్‌తో ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 157 పరుగుల ఆధిక్యాన్ని అందుకుంది. 86/1 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను కొనసాగించిన ఆసీస్ 87.3 ఓవర్లలో 337 పరుగులకు ఆలౌటైంది. ట్రావిస్ హెడ్(141 బంతుల్లో 17 ఫోర్లు, 4 సిక్స్‌లతో 140) విధ్వంసకర సెంచరీతో చెలరేగగా.. మార్నస్ లబుషేన్(126 బంతుల్లో 9 ఫోర్లతో 64) హాఫ్ సెంచరీతో రాణించాడు. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్(4/98), జస్‌ప్రీత్ బుమ్రా(4/61) నాలుగేసి వికెట్లు తీయగా.. నితీష్ కుమార్ రెడ్డి, రవిచంద్రన్ అశ్విన్ చెరో వికెట్ పడగొట్టారు.

పోరాడుతున్న భారత్..

157 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్.. 86 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. యశస్వి జైస్వాల్(24), కేఎల్ రాహుల్(7), విరాట్ కోహ్లీ(11), శుభ్‌మన్ గిల్(28) మరోసారి నిరాశపర్చారు. ప్రస్తుతం క్రీజులో కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు రిషభ్ పంత్ ఉన్నాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 44.1 ఓవర్లలో 180 పరుగులకు కుప్పకూలింది.

# అరుదైన ఘనతను అందుకున్న టీమిండియా పేసర్ బుమ్రా

**ఈ ఏడాది టెస్టుల్లో 50 వికెట్లు పడగొట్టిన తొలి బౌలర్‌గా బుమ్రా**

**ఒక క్యాలెండర్ ఇయర్‌లో 50 లేదా అంతకంటే ఎక్కువ వికెట్లు తీసిన మూడో భారత పేసర్‌గా రికార్డు**

**బుమ్రా కంటే ముందు మాజీ పేసర్లు కపిల్ దేవ్, జహీర్ ఖాన్ పేరిట ఈ ఘనత**

బోర్డర్–గవాస్కర్ ట్రోఫీలో భాగంగా అడిలైడ్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో టీమిండియా పేసర్ జస్ప్రీత్ బుమ్రా అరుదైన ఘనత సాధించాడు. ఈ ఏడాది టెస్టుల్లో 50 వికెట్లు పడగొట్టిన తొలి బౌలర్‌గా నిలిచాడు. శుక్రవారం ఆసీస్ ఇన్నింగ్స్ లో భాగంగా ఓపెనర్ ఉస్మాన్ ఖవాజాను ఔట్ చేయడం ద్వారా 50 వికెట్లు పూర్తి చేసుకున్నాడు.

ఈ ఏడాది ఇప్పటివరకు మొత్తం 11 టెస్టులు ఆడిన బుమ్రా 50 వికెట్లు పడగొట్టాడు.దీంతో ఒక క్యాలెండర్ ఇయర్‌లో 50 లేదా అంతకంటే ఎక్కువ వికెట్లు సాధించిన మూడో భారత పేస్ బౌలర్‌గా అతడు రికార్డుకెక్కాడు. బుమ్రా కంటే ముందు మాజీ పేసర్లు కపిల్ దేవ్, జహీర్ ఖాన్ ఈ ఘనత అందుకున్నారు. 1979లో కపిల్ 17 మ్యాచులు ఆడి 74 వికెట్లు తీశాడు.1983లో 18 టెస్టుల్లో 75 వికెట్లు పడగొట్టాడు. ఇక జహీర్ 2002లో 15 మ్యాచుల్లో 51 వికెట్లు తీశాడు.




హిమ్మత్‌లాల్ మన్కడ్, బీఎస్ చంద్రశేఖర్, అనిల్ కుంబ్లే, హర్భజన్ సింగ్, రవిచంద్రన్ అశ్విన్ కూడా ఒకే క్యాలెండర్ ఇయర్‌లో 50 కంటే ఎక్కువ వికెట్లు పడగొట్టారు. కానీ, వీరందరూ స్పిన్ బౌలర్లు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**